PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 169 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 09 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

# ఇంటింటా జాతీయ జెండా..

## - దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యానికి సీఎం చంద్రబాబు పిలుపు

- ఏపీలో ‘పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్’ కార్యక్రమానికి శ్రీకారం
- ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరే యాలని పిలుపు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనే లక్ష్యం
- ప్రజలు లబ్దిదారులుగా కాకుండా దేశ నిర్మాణంలో
- భాగస్వాములు కావాలన్న సీఎం
- యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ దీన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని ఆదేశం



**నేటి శుభోదయ, అమరావతి :** దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ‘పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్’ అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించేలా ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని ఆయన దిశానిర్దేశం చేశారు. శనివారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమ రూపకల్పనపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించి 80వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, దేశ నిర్మాణ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాలని సూచించారు. "ఆగస్టు 15 నుంచి ‘పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్’ కార్యక్రమాన్ని ప్రారంభించాలి. ఇందులో......

2

# ఐక్యతే మన బలం

## - క్విట్ ఇండియా స్ఫూర్తిపై పవన్ ట్వీట్



2

- క్విట్ ఇండియా ఉద్యమాన్ని స్మరించుకున్న పవన్ కల్యాణ్
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు
- సిసలైన భారతావని నిర్మాణమే వారికిచ్చే గౌరవమన్న పవన్
- ఐక్యత, సమష్టి సంకల్పమే దేశ నిజమైన బలమని వ్యాఖ్య

# ప్రధానిలా కాదు, మా సీనియర్‌లా మాట్లాడారు

## - ఐఐటీ గోల్డ్ మెడలిస్టులు

- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్స వానికి ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ
- ప్రధాని ప్రసంగం తమను ఎంతగానో ఆకట్టుకుందని చెప్పిన గోల్డ్ మెడలిస్టులు
- ఓ సీనియర్ మాట్లాడినట్టు అనిపించిందని విద్యార్థుల హర్షం



2

# వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉంది

## - రాష్ట్రపతికి లేఖ రాసిన సునీత



- వివేకా హత్య కేసులో న్యాయం కోసం రాష్ట్రపతికి కుమార్తె సునీత లేఖ
- ఏడేళ్లు దాటినా పూర్తిస్థాయి న్యాయం జరగ లేదని ఆవేదన
- హత్య వెనుక భారీ కుట్ర, మనీ ట్రయల్‌పై సమగ్ర విచారణకు విజ్ఞప్తి
- హత్య వార్త జగన్‌కు ముందుగా ఎలా తెలిసిందో తేల్చాలని అభ్యర్థన
- ప్రధాని, ఏపీ, తెలంగాణ సీఎంలకు కూడా లేఖ ప్రతులు

2

# తాడేపల్లిలో బ్రహ్మం చౌదరిని పరామర్శించిన సీఎం చంద్రబాబు



**నేటి శుభోదయ, తాడేపల్లి :** కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై, చికిత్స అనంతరం తాడేపల్లిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను సీఎం స్వయంగా వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మం చౌదరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మం చౌదరి కుటుంబ సభ్యులతోనూ చంద్రబాబు మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, సీఎం చంద్రబాబు నేరుగా ఆయన నివాసానికి వెళ్లడం ప్రాధాన్యత సంత రించుకుంది. పూర్తిగా కోలుకునేంత వరకు ఆయన ఆరోగ్యాన్ని పర్య వేక్షించాలని వైద్యులకు సీఎం సూచించినట్లు సమాచారం.

# అమరావతి పనుల్లో అవినీతి?

## - సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు



- అమరావతిలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్న నారాయణ
- ఐకానిక్ టవర్లు, సచివాలయ నిర్మాణం జోరుగా సాగుతోందని వ్యాఖ్య
- అవినీతి పునాదులు బలపడుతు న్నాయని నారాయణ ఆందోళన
- రాజధాని నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిమాండ్

**నేటి శుభోదయ, అమరావతి :** అమరావతి రాజధాని నిర్మాణ పనులపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధానిలో పనులు వేగవంతంగా సాగుతుండటాన్ని ఆయన స్వాగతిస్తూనే, అదే స్థాయిలో అవినీతి కూడా పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని నారాయణ పేర్కొన్నారు. ఎల్ అండ్ టీ సంస్థ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్లు అద్భుతంగా ఉన్నాయని, ఎన్‌సీసీ సంస్థ సచివాలయ నిర్మాణ పనులను చురుకుగా ముందుకు తీసుకెళుతోందని ఆయన కొనియాడారు. అయితే, గడిచిన పదేళ్ల కాలంలో రాజధాని నిర్మాణానికి తీవ్ర విఘాతం కలిగిందని విమర్శించారు. తొలి ఐదేళ్లలో ప్రాధాన్యతాలను గుర్తించకపోవడం వల్ల జాప్యం జరిగిందని, ఆ తర్వాతి ఐదేళ్లలో రాజధానికి తీరని నష్టం వాటిల్లిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాల్లో భారీగా అవినీతి చోటుచేసుకుంటోందన్న వాదన బలంగా ఉందని, అవినీతి పునాదులు పటిష్ఠమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు.

# మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు.. - రోజా

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలన్న రోజా
- లంచాలు తీసుకుని అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపణ
- ప్రధాని మోదీ స్పందించి చర్యలు తీసుకోవాలన్న రోజా



**నేటి శుభోదయ, అమరావతి :** ఏపీ డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా డిమాండ్ చేశారు. వైసీపీ పిలుపు మేరకు నగరిలో చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ అక్రమాలపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. మెరిట్ ఉన్న అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, లంచాలు దండుకుని అనర్హులకు. ....

2

# ఏపీపై ఎల్‌నినో పంజా..

## కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి



2

## ఇంటింటా జాతీయ జెండా..

**మొదటిపేజీ తరువాయి..** భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజలను చైతన్యవంతం చేయాలి. 'మై నేషన్, నేషన్ ఫస్ట్' (నా దేశం, దేశమే ప్రథమం) అనే భావన ప్రతి ఒక్కరిలోనూ కలిగించాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలు కేవలం ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, రాష్ట్ర భవిష్యత్ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా (స్టేక్‌హోల్డర్లు) మారాలని చంద్రబాబు ఆకాంక్షించారు. "రాష్ట్ర, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత, విద్యార్థుల శక్తిసామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలి. వారి ఆలోచనలకు, ఉత్సాహానికి సరైన వేదిక కల్పించాలి. గ్రామస్థాయి నుంచి నాయకత్వ లక్షణాలున్న వారిని ప్రోత్సహించాలి. ఒకప్పుడు గ్రామాల్లో ఉన్న స్వచ్ఛంద సేవా స్ఫూర్తిని పునరుద్ధరించడానికి ఈ కార్యక్రమం దోహదపడాలి" అని ఆయన వివరించారు. 2047 లక్ష్యాల సాధన దిశగా ఏటా సాధించిన ప్రగతిపై ప్రతి ఆగస్టు 15న నివేదికలు సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, పలువురు ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఐక్యతే మన బలం: క్విట్ ఇండియా స్ఫూర్తిపై పవన్ ట్వీట్

**మొదటిపేజీ తరువాయి..** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆ మహోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులర్పించారు. శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా ఈ మేరకు తన సందేశాన్ని పంచుకున్నారు. దేశ చరిత్ర గతిని మార్చి, భారతీయ ఆత్మను మేల్కొల్పిన మహోన్నత ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమమని ఆయన కొనియాడారు. "1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ ఇచ్చిన 'డూ ఆర్ డై' (సాధించు లేదా మరణించు) పిలుపు కోట్లాది మంది భారతీయుల్లో అచంచలమైన దేశభక్తిని, ధైర్యసాహసాలను నింపింది. ఈ నినాదం స్వాతంత్ర్య పోరాటాన్ని ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమంగా మార్చింది" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మాతృభూమి విముక్తి కోసం ప్రాణత్యాగాలు చేసిన ఆ మహనీయులకు తాను శిరస్సు వంచి ప్రణమిల్లుతున్నట్లు తెలిపారు. భారతదేశ వాస్తవిక శక్తి ప్రజల ఐక్యతలో, సవాళ్లను అధిగమించాలనే సమష్టి సంకల్పంలోనే ఉందని ఈ ఉద్యమం మనకు గుర్తుచేస్తోందన్నారు. పటిష్టమైన, స్వయం సమృద్ధ, అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడం ద్వారానే ఆ వీరుల కలలకు, వారి త్యాగాలకు సరైన న్యాయం చేకూరుతుందని పవన్ కల్యాణ్ తన పోస్టులో వివరించారు.

## మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారు.. - రోజా

**మొదటిపేజీ తరువాయి..** కట్టబెట్టారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలపై మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ స్పందించి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ దీక్షా శిబిరాలపై కోడిగుడ్లతో దాడులు చేస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారని రోజా మండిపడ్డారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించే వరకు నిరసనలు ఆపేది లేదని, తిరుపతిలో త్వరలోనే భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

## నోరు పారేసుకుంటే ఇళ్లకు వచ్చి కొడతాం..

### - పేర్ని నానికి బొండా ఉమ తీవ్ర హెచ్చరిక



**నేటి శుభోదయ, అమరావతి :** విమర్శలు హుందాగా చేయాలని, హద్దు మీరి నోరు పారేసుకుంటే ఇళ్లకు వచ్చి కొడతామని వైసీపీ నేత పేర్ని నానితో పాటు ఆ పార్టీ నాయకులకు టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ తీవ్రస్థాయిలో వార్నింగ్ ఇచ్చారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. నిరసనల పేరుతో రోడ్లపైకి వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడితే చూస్తూ ఊరుకునేది లేదని, డీఎస్సీపై చర్చకు సిద్ధమని సవాల్ చేస్తే ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడితే సహించేది లేదని బొండా ఉమ స్పష్టం చేశారు. "మీరు రప్పా.. రప్పా అంటే చూస్తూ ఊరుకోవాలా? మేము కనుక రౌడీయిజం చేస్తే మీరు రోడ్లపై తిరగగలరా? నా టికెట్ గురించి మాట్లాడటానికి మీరెవరు? మా అధినేత చంద్రబాబు అనుకుంటే టికెట్ ఇస్తారు" అన్నారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో తన నియోజకవర్గం టాప్ 8లో ఉందని తెలిపిన ఆయన, ఇకపై హద్దు మీరి ప్రవర్తిస్తే ఎక్కడికైనా వచ్చి సంగతి తేలుస్తామని హెచ్చరించారు.

## ప్రధానిలా కాదు, మా సీనియర్‌లా మాట్లాడారు - ఐఐటీ గోల్డ్ మెడలిస్టులు

**మొదటిపేజీ తరువాయి..** శనివారం జరిగిన ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై గోల్డ్ మెడల్ విజేతలు ప్రశంసలు కురిపించారు. ఆయన తమతో ఒక దేశ ప్రధానిలా కాకుండా, తమ క్యాంపస్‌కు చెందిన ఒక సీనియర్‌లా మాట్లాడటం తమను ఎంతగానో ఆకట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ, పట్టాలు అందుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కేవలం డిగ్రీలను మాత్రమే కాకుండా, దేశ సేవ చేయాలనే లక్ష్యాన్ని కూడా తమతో పాటు తీసుకెళ్తున్నారని ఆయన ఆకాంక్షించారు. ఈ స్నాతకోత్సవంలో 587 మంది పీహెచ్‌డీ స్కాలర్‌లతో సహా మొత్తం 3,000 మందికి పైగా విద్యార్థులు తమ పట్టాలను అందుకున్నారు. 'పర్ఫెక్ట్ టెన్' గోల్డ్ మెడల్ గ్రహీత అమర్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "ఆయన ప్రసంగించిన తీరు మాతో పూర్తిగా కనెక్ట్ అయ్యింది. మేం మా ప్రధాని ప్రసంగాన్ని వింటున్నట్లు కాకుండా, ఒక సీనియర్ మాతో మాట్లాడుతున్నట్లుగా అనిపించింది" అని పేర్కొన్నారు. మరో గోల్డ్ మెడలిస్ట్ అక్షత్ సింఘాల్ మాట్లాడుతూ.. క్యాంపస్‌లోని 'నైట్ మెస్', జియా సరాయ్‌లో పోహా తినడం వంటి చిన్న అంశాల గురించి కూడా ప్రధానికి తెలియడం తమకు ఆశ్చర్యం కలిగించిందని చెప్పారు. బయో మెడికల్ ఇంజనీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన రామిరెడ్డి వెంకట సాయి రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "హాస్టల్‌లో తెల్లవారుజామున 3 గంటలకు జరిగే విషయాలను సైతం ప్రధాని ప్రస్తావించారు. ఇంతటి ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి మా క్యాంపస్ జీవితంలోని చిన్నచిన్న క్షణాలను గుర్తుంచుకోవడం మాకు ఎంతో సంతోషాన్నిచ్చింది" అని వివరించారు.

## వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉంది

### - రాష్ట్రపతికి లేఖ రాసిన సునీత

**మొదటిపేజీ తరువాయి..** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతా రెడ్డి, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. తన తండ్రి హత్యకు గురై ఏడేళ్లకు పైగా గడిచినా తమ కుటుంబానికి ఇంతవరకు పూర్తి న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉందని ఉద్ఘాటించారు. కేసు దర్యాప్తులో వెలుగు చూడని అనేక కీలక అంశాలను వెలికితీయాలని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె తన లేఖలో కోరారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన సీబీఐ దర్యాప్తు, తదనంతర పరిణామాలను సునీత తన లేఖలో రాష్ట్రపతికి వివరించారు. హత్య జరిగి ఇన్నేళ్లయినా నేటికీ హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోలేకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. హత్య వెనుక ఉన్న పెద్ద కుట్రను, కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీల కోణాన్ని సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. దర్యాప్తులో కొన్ని కీలకమైన అంశాలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు దిశ, ఈనాడు పత్రికలు కథనాలు ప్రచురించాయి. ముఖ్యంగా, వివేకా హత్య వార్త బయటకు రాకముందే అప్పటి ప్రతిపక్ష నేత జగన్ కు ఎలా తెలిసిందనే అంశాన్ని లోతుగా దర్యాప్తు చేయాలని సునీత కోరారు. ఈ విషయంలో జగన్ పాత్రపై విచారణ జరపాల్సి ఉందని 2023 మే 25న సీబీఐ స్వయంగా హైకోర్టులో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌ను ఆమె తన లేఖలో ఉటంకించారు. ఈ కీలక అంశాన్ని ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను (సిట్) ఏర్పాటు చేసినా, ఆ తర్వాత సీబీఐ నాలుగు చార్జిషీట్లు దాఖలు చేసినా, కేసులో లోతైన దర్యాప్తు జరగలేదనే భావనను ఆమె వ్యక్తం చేశారు. తాను న్యాయస్థానాల విచారణలో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని, దర్యాప్తులో ఇప్పటివరకు బయటకు రాని వాస్తవాలను వెలికితీయాలన్నదే తన ఉద్దేశమని సునీత స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తును డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) లేదా కేంద్ర హోం మంత్రిత్వ శాఖలోని అధికారికి బదిలీ చేయాలని అభ్యర్థించారు. నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తును సంతృప్తికరంగా ముగించి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం, న్యాయ శాఖ మంత్రులు, ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలకు కూడా ఆమె ఈ లేఖ ప్రతులను పంపారు. ఏడేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని, ఇకనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు సునీత తన లేఖలో పేర్కొన్నారు.

## ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

**మొదటిపేజీ తరువాయి..** ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. "పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు" అని ఆమె వ్యాఖ్యానించారు.

ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు.

ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరపున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

**కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:**

1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి.
2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి.
3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి.
4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి.
5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి.
6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి.
7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి.

తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. "ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన కృష్ణా డెల్టా రైతులు

- రైతు సంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో రైతుల రాస్తారోకో
- కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించాలి
- సాగునీరు ఇచ్చే వరకు పోరాటం ఆగదు
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ హెచ్చరిక
- కృష్ణా డెల్టాను ఎడారిగా మార్చవద్దు
- కృష్ణా డెల్టా రైతుల డిమాండ్

**పెదపాడు , ఆగస్టు 8, నేటి శుభోదయ :** సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతాంగం రోడ్డెక్కారు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదపాడు మండలం కొత్తూరులో పెదపాడు,దెందులూరు,ఏలూరు మండలాల కృష్ణా డెల్టా రైతులు, కౌలు రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు ఇచ్చి పంటలు సాగు చేసుకునే అవకాశం కల్పించాలంటూ నినాదాలు చేశారు. రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదని విమర్శించారు. కృష్ణా డెల్టా ఆయకట్టు భూములకు గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి ప్రధాన కాలువకు అదనపు జలాలు విడుదల చేసి పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు రూరల్ మండలం కృష్ణా డెల్టాకు 10 వేల ఎకరాలకు, పెదపాడు మండలం ఆయకట్టు భూములకు తూర్పు లాకులు వద్ద మోటార్లు పెట్టి తోడి సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దెందులూరు మండలం సీతంపేట ఛానల్ కు గోదావరి జలాలు మళ్లించాలని కోరారు. పట్టిసీమ,పులిచింతల నుండి కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని కోరారు.కృష్ణా కేఈ కెనాల్, గోదావరి ప్రధాన కాలువలు సాగునీటి పారుదలకు ఇబ్బందులు ఉంటే యుద్ధ ప్రాతిపదికిన పూడిక తీసి గోదావరి జలాలు కృష్ణా నల్లా శివారు భూములకు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో గోదావరి జలాలను కేఈ కెనాల్ ద్వారా కృష్ణాజిల్లాలోని తేలప్రోలు వరకు



మళ్లించి కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. చిత్తశుద్ధితో ప్రభుత్వం,అధికారులు వ్యవహరించి ఎల్ నినో తీవ్రత తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్న నేపథ్యంలో కృష్ణా డెల్టాలో పంటల సాగుకు అవకాశం కల్పించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు ఎకరాకు రూ. 10వేలు నుండి రూ. 15వేలు వరకు పెట్టుబడి పెట్టి వేసిన వరి నారుమళ్లు నాట్లను కాపాడాలన్నారు. కృష్ణా డెల్టాకు సాగునీరు ఇచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చి రైతులు,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు సుదూర ప్రాంతాలకు వలస పోవాల్సిన దుస్థితి కల్పించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు ఆవాల మోహన రావు, పల్లపోతు రెడ్డియ్య, బండి శ్రీనివాస రావు, తలారి జయరాజు, శలా సూరిబాబు, పంది వెంకటేశ్వరరావు, కడిమి సాంబశివరావు, చెడుగొండి సూర్యనారాయణ, ఆవాల వర ప్రసాద్, శనగల సత్యనారాయణ, అలుగులు హనుమంతరావు, మల్లవరపు రాంబాబు, కడిమి రాజు, గోపాల వెంకటేశ్వరరావు, బాల్ద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరుకున్న నియోజవర్గస్థాయి వైసిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**తాడేపల్లిగూడెం, ఆగస్టు 8,నేటి శుభోదయ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం పోలీస్ ఐల్యాండ్ సెంటర్‌లో డీఎస్సీ-2025 అక్రమాలపై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయని ఈ దీక్షలో విద్యార్థులు,నిరుద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు జరిగిన అన్యాయంపై వైఎస్ఆర్సిపి తీవ్రమైన పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. 2025-డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణ చెయ్యాలని, డీఎస్సీ లీకేజీ,అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చెయ్యాలని,ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ భృతి నెలకు రూ,3000/- వేలు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం డీఎస్సీ ద్వారా భర్తీ చేసిన 16 వేల ఉపాధ్యాయ పోస్టుల్లో పారదర్శకత పాటించకుండా, అర్హులైన అభ్యర్థులను పక్కనపెట్టి, అనర్హులకు అధికార పార్టీ అనుచరులకు ఉద్యోగాలు కట్టబెట్టిందని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో అక్రమంగా వెయిటేజ్ మార్కులు జోడించి నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు నిర్వహించడం యువత భవిష్యత్తుతో చెలగాటమాడటమేమిటని మండిపడ్డారు.ఈ డీఎస్సీ కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలపై



సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్నిహెచ్చరించారు.ఈ ఈ రిలే నిరాహార దీక్షలో తాడేపల్లిగూడెం రూరల్ నాయకులు రూరల్ మండల అధ్యక్షులు చిట్టూరి బాపన్న ముప్పిడి పెద్ద అబ్బులురెడ్డి, రెడ్డి రమేష్ రెడ్డి, ఎంపిటీసి సభ్యులు మార్లపూడి సుబ్బారావు, గోపిశెట్టి దొరబాబు, కండెల్లి రాజేష్, గోతియ్య, కండు బోయిన కృపవరం, పాలకోడేటి సురేష్, పట్టణ నాయకులు పట్నాల గణపతి లంకా రాజశేఖర్ కలిశెట్టి తాతారావు, పెంటపాడు మండల అధ్యక్షులు కైగాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, నల్లిమిల్లి విజయానంద రెడ్డి (అంజి) మారంపూడి ఏసు దాసు, మొఖమట్ల శ్రీను, మారంపూడి రవికుమార్ ఉండ్రాజవరపు రాజు, వింజమూరు శ్రీనివాస్, కర్రీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు. అనంతరం పట్టణ నాయకులు దీక్షలో కూర్చున్న వారికి పండ్ల రసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

# మహిళలు సంపద సృష్టించే స్థాయికి ఎదగాలి

- మహిళలకు అండగా ఉంటా
- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి భరోసా

**అనంత పురం బ్యూరో, ఆగస్టు 08 , నేటి శుభోదయ :** అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్ లోశ్రీనిధి ఉమెన్స్ ఎక్స్‌పో నిర్వాహకుల ఆహ్వానం మేరకు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి హాజరై, స్టాల్స్‌ను సందర్శించి, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బల్లా పల్లవి మాట్లాడుతూ మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది, కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు కేవలం సంపదను వినియోగించేవారిగా కాదు... సంపదను సృష్టించే శక్తిగా ఎదగాలని పేర్కొన్నారు.ప్రతి మహిళలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభను, వ్యాపార స్ఫూర్తిని ప్రోత్సహించడమే నిజమైన మహిళా సాధికారత అని ఆమె స్పష్టం చేశారు.మహిళలకు ఏ విధమైన సహాయ,సహకారం అవసరమైనా తన వంతు అండగా నిలుస్తానని బల్లా పల్లవి తెలియజేశారు. అలాగే భవిష్యత్‌లో మహిళల కోసం



ఎక్స్‌పో నిర్వహించేందుకు హాల్ అవసరమైతే తప్పకుండా ఏర్పాటు చేస్తామని బల్లా పల్లవి తెలిపారు.

# వెంకన్న సేవలోఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం ,ఆగస్టు 8, నేటి శుభోదయ :** తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామం ద్వారకానగర్ లో శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలను శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఈ పవిత్రోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి చందనంతో అలంకరణ చేశారు. ఆలయ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన బొలిశెట్టి మాట్లాడుతూ చిన్న తిరుపతి, పెద్ద తిరుపతికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్న అనుభూతి ఈ ఆలయంలో కలుగుతుందని అన్నారు.భగవంతుడు ఎక్కడో లేడని, ప్రతి మనిషిలోనూ ఉన్నాడనే విషయాన్ని ప్రతి ఒక్కరూగుర్తించాలన్నారు.మనం చేసే ప్రతి మంచి పనిని భగవంతుని ప్రతిరూపంగా భావించాలని, అదే విధంగా చేసే చెడు పనులను కూడా భగవంతుడు గమనిస్తాడనే విషయాన్ని గుర్తించి నడుచుకోవాలని సూచించారు.హిందూ ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.చిన్న తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని ఇక్కడికి తీసుకొచ్చి పవిత్ర కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించే అవకాశం కల్పించడం తాడేపల్లిగూడెం ప్రజలకు మహాభాగ్యమని పేర్కొన్నారు.ఎన్ని కష్టాలు, అనారోగ్య పరిస్థితులు, కరువు వచ్చినా తాడేపల్లిగూడెం ప్రజలకు భగవంతుని ఆశీస్సులు ఉన్నాయని అన్నారు.కరోనా సమయంలో కూడా భగవంతుడు మనతో ఉండి మనల్ని నడిపించాడనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. ఇలాంటి దేవాలయాల ద్వారా భారతీయ సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం ,ఆగస్టు 8, నేటి శుభోదయ** వైద్యం ఖరీదుగా మారిన తరుణంలో ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రజలు సభ్యులుగా పరుచుకోవాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక వాకర్స్ అసోసియేషన్ భవనం నందు వెజ్జు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెజ్జు ఫౌండేషన్ ద్వారా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు మేలు చేయాలని ఆయన సూచించారు "ఉచితంగా వైద్య పరీక్షలు" ఆశ్రమ హాస్పిటల్ (ఏలూరు,) హెల్ప్ హాస్పటల్ (విజయవాడ ) నిపుణులైన వైద్య బృందం రోగులకు వైద్య సేవలు అందించారు. స్థానిక వెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 418 మందికి ఎక్స్రే, ఈసీజీ, 2డిఈ, అల్ట్రా సౌండ్ స్కాన్,జనరల్ మెడిసిన్, ఈ ఎన్ టి, డెంటల్, కంటి, ఆర్థో, రేల సమస్యలు, షుగర్, బిపి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, 125 మందికి 2డి ఈకో టెస్టులు నిర్వహించి 25 మందికి యాంజియోగ్రామ్ అవసరం అని నిర్ధారించారు . వీరికి హెల్ప్ హాస్పటల్ విజయవాడ వారిచే ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ), ఎస్వీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెద్ద కృష్ణంరాజు, బివిఆర్ కళాకేంద్ర వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, లైన్స్ క్లబ్ గవర్నర్ గట్టెం మాణిక్యాలరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి. శ్రీనివాస్, బిజెపి నర్సాపురం పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ నరిసే సోమేశ్వరరావు, పి.ఎం.పి అసోసియేషన్ నాయకులు ఎస్.కోటేశ్వరరావు, ఎస్.కే బాజీ, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# రైతులు, పశువుల కాపరులకు గొడుగుల పంపిణీ చేసిన టిడిపి నాయకుడు పెదపాటి భీమరాజ్..





**అనంత పురం, ఆగస్టు 04, నేటి శుభోదయ :** వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో డా. జయలక్ష్మి పాల్గొన్నారు, ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ ప్రధానంగా ఈ రోజు థీమ్ యుక్త వయస్సు లో రక్త హీనత నివారణ అన్న అంశం మీద వైద్య సిబ్బంది తీసుకోవలసిన చర్యలు పట్ల అవగాహన క ల్పించ డ ం జరిగింది.అలాగే ఈ రోజు అజండా అంశం “”ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు “”సందర్భంగా తల్లి పాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు అలాగే కుష్టు వ్యాధి ,టీబీ నివారణ,మరియు ఎచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ అంశాలు పై సవివరంగా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కొనకొండ్ల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వివిధ వ్యాధుల నివారణ విధానాలు గురించి అవగాహన కల్పించారు మరియు కుష్టు వ్యాధి పట్ల మంచి అవగాహన కలిగి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రోస్సాకంగా సర్టిఫికెట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ నాగన్న, ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురుప్రసాద్, లక్ష్మీదేవి,యం పి ఎచ్ ఈ ఓ కుమార్ స్వామి, సుశీలమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కొనకొండ్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధలకు, వృద్ధులకు, యాచకులకు, స్పెషల్ అన్నదానం చేసిన మెట్టు గోవిందా రెడ్డి



**మాచర్ల ఆర్ సి ఇన్చార్జ్, ఆగస్టు 08, నేటి శుభోదయ :** స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న శ్రీ శారదా మాత ఉచిత నారాయణ సేవలో భాగంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదు దగ్గర ఉన్నటువంటి అనాధలు, వృద్ధులు ,యాచకులకు ప్రత్యేకమైన అన్నదానం చేసినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి తెలిపారు .ఎన్,ఎస్పి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. రమేష్ వారి ధర్మపత్ని లలిత పెళ్లిరోజు సందర్భంగా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న శ్రీ శారదా మాత ఉచిత నారాయణ సేవలో స్వయంగా పాల్గొని బస్టాండ్ ,రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదు దగ్గర ఉన్నటువంటి అనాధలు ,వృద్ధులు, యాచకులకు ప్రత్యేకంగా ఆహారం తయారు చేయించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వయంగా వడ్డించినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి .రమేష్ గారు మాట్లాడుతూ మానవసేవయే ,మాధవ సేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో మెట్టు గోవిందరెడ్డి ఈ విధంగా ప్రతిరోజు మూడు పూటలా నిత్య అన్నదానం చేయటం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. అంతేకాకుండా అనాధ విద్యార్థులకు ఉచిత విద్యను అందించటం ,నిరుపేద విద్యార్థులకు బట్టలు, పుస్తకాల పంపిణీ చేయుట వెనుకబడ్డ ప్రాంతాలలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించుట ,అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించుట మాచర్ల పట్టణంలో స్వామి వివేకానంద సేవాశ్రమం దగ్గర ఉచిత మంచినీటి ట్యాంకర్ నిర్మించి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచుట మరియు ముఖ్యంగా ఆర్టిసి బస్టాండ్ లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ఏర్పాటు చేయుట ఎక్కడ ప్రజలకు సేవ అవసరము అక్కడ స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఉండేవిధంగా సేవ చేయుట చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ కు సహాయ, సహకారాలు అందజేసి నిరుపేద ప్రజల యొక్క ఆకలి బాధలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మీనారాయణ డీఏవో, ఎస్కే ఖాదర్ వలీ టెక్నికల్ ఆఫీసర్, పి రమేష్ సీనియర్ అసిస్టెంట్, మెట్టు రఘురామిరెడ్డి సీనియర్ అసిస్టెంట్, కే .కిషోర్ టైపిస్ట్, జి .కోటేశ్వరరావు టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా బీజేపీ ఇన్చార్జి కి ఘన స్వాగతం పలికిన మాచర్ల బీజేపీ అధ్యక్షుడు కాంతి కుమార్



**మాచర్ల ఆర్ సి ఇన్చార్జ్ ,ఆగస్టు 08 , నేటి శుభోదయ :** నూతనంగా భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తోగంటి శ్రీనివాస్ చౌదరి మండల పర్యటన సందర్భంగా ఈరోజు మాచర్ల కి విచ్చేసినారు వారిని మాచర్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ స్వాగతించారు. అనంతరం మాచర్ల పట్టణంలో గల ప్రముఖ క్షేత్రమైనటువంటి శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి దేవస్థానమునకు తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వదచనలు ఇప్పించడం జరిగినది. తదుపరి మాచర్ల పట్టణ బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా ఇన్చార్జ్ అయినటువంటి శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయుటకు ప్రతి కార్యకర్త ఏ విధంగా ప్రయత్నం చేయాలో, భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్నటువంటి ప్రతి పథకాన్ని ఏ విధంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలి, అలాగే త్వరలో జరగబోయే సంస్థాగత ఎన్నికలకి పార్టీ ఏ విధంగా సిద్ధపడాలో అనే అంశాలపై చర్చించి దిశా నిర్దేశం ఇవ్వటం జరిగినది. అనంతరం కొత్తగా ఏర్పడినటువంటి వివిధ మోర్చా అధ్యక్షులకి నియామక పత్రాలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూనే ప్రతి కార్యకర్త పార్టీ నిర్దేశించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ పదాధికారులు,సీనియర్ నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# గాడాలలో కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ తల్లి బోనాల వేడుక.. !

- **అమ్మవారి శాకాంబరి అలంకరణ మహోత్సవం..!**
- **మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు హాజరు.. .**
- **పూజల్లో పాల్గొన్న జక్కంపూడి విజయలక్ష్మి..!!**





**కోరుకొండ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** కోరుకొండ మండలం గాడాల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగాలమ్మ అమ్మ వారి బోణాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నిర్వహించిన ఈ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డాక్టర్ రాజశ్రీ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కొండపల్లి దుర్గారావు పూజల్లో పాల్గొన్నారు.ఆషాడ మాసం సందర్భం గా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలకు పండ్లతో శాకాంబరి అలంకరణ చేశారు. అనంతరంఅమ్మ వారికి సారే సమర్పణ, 700 ముత్తయిదువులకు ఒడి బియ్యం, పసుపు కుంకుమ , జా కెట్లు, గాజులు అందజేశారు.వందలాదిమంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్రలెన్ని పన్నినా కర్షకులను కాపాడుకుంటాం

## - కారంపూడి మిర్చి రైతులకు న్యాయం చేస్తాం..!





**మాచర్ల ,ఆగస్టు 08 నేటి శుభోదయ :** కుట్రలెన్ని పన్నినా కర్షకులను కాపాడుకుంటామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. కారంపూడి మండలం, గాదెవారిపల్లి, పెదకొదమగండ్ల, చినకొదమగండ్ల, భట్రువారిపల్లి, ఇనుపరాజుపల్లి, కాచవరం తదితర గ్రామాల్లోని మిర్చి రైతుల వద్ద నుంచి మిర్చి కొనుగోలు చేసి, రూ.1 కోటి 70 లక్షలకు పైగా ఎగనామం పెట్టిన చల్లా అయ్యప్ప బాధితులు శనివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిశారు. దాదాపు 53 మంది రైతులు తమ గోడును ఎమ్మెల్యే జూలకంటికి విన్నవించుకున్నారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని కలిసి తమ బాధ చెప్పుకున్నమని, దీనిపై మీరు కూడా స్పందించి, తగు న్యాయం చేయమని రైతు సోదర్లు ఆయనకు వివరించారు. రైతుల పక్షాన కారంపూడి ఎస్సై వాసు నిలబడి, మిర్చి వ్యాపారి చల్లా అయ్యప్ప నుంచి డబ్బులు ఇప్పించే క్రమంలో ఆయన భార్య చల్లా లక్ష్మి బట్టలపై పురుగు మందు పోసుకుని నాటకం అడిందని ఎమ్మెల్యేకు చెప్పారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన మిర్చిని గుంటూరు మిర్చి యార్డు నందు విక్రయించి, మే 5 నుంచి ఆ నెలాఖరు వరకు దాదాపు రూ. 1 కోటి 40 లక్షలు తీసుకొచ్చారని, కేవలం రైతులకు ఎగ్గొటే నేపంతోనే నాటాకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. వ్యాపారి ఇంట్లోనే లెక్కలు చూస్తున్న క్రమంలోనే చల్లా లక్ష్మీ హైడ్రామాకు తెరతీసి, ఎస్సై వాసు హింసిస్తున్నాడని చెప్పి.., పురుగులు మందు తాగినట్లు నటించి, పిడుగురాళ్ల హాస్పటల్ చేరిందని, అక్కడ నుంచి మరోకొత్త నాటకానికి తెరతీశారని చెప్పారు. ఎస్సై వాసు రైతుల పక్షాన నిలబడి న్యాయం చేసేందుకు చివరి వరకు నిలబడ్డారని చెప్పుకొచ్చారు. వ్యాపారి వద్ద డబ్బులు ఉన్నాయని, మాకు ఎగ్గొట్టాడానికి ఇవన్నీ చేస్తున్నాడని ఎమ్మెల్యే కు ఫిర్యాదు పంట అమ్మిన డబ్బులు తిరిగి రాక చాలా నష్టపోయామని, ముందు కౌలు కట్టి పొలాలు తీసుకోవాలన్నా తమ డబ్బుల్లేక పొలాలు కౌలుకు కూడా ఇవ్వడం లేదని, కనీసం పిల్లల చదువులకు సైతం డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు. రైతుల గోడు విన్న జూలకంటి స్పందిస్తూ .. రైతుల సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలానే చల్లా అయ్యప్పకు సహకరిస్తున్న వారిపైన కూడా చర్యలు ఉంటాయని చెప్పారు. ధైర్యంగా ఉండాలని, మీకు ఏ కష్టమొచ్చిన మీ పక్షాన నిలబడతానని రైతులకు మనోధైర్యాన్ని అందించారు. దళారులకు రాజకీయం మద్దతు పలకడం కారణంగానే ఇలా జరిగిందని, రైతు పక్షాన కచ్చితంగా నిలబడతామని భరోసా ఇచ్చారు.

## వైసీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు



**తాడేపల్లిగూడెం ,ఆగస్టు 8, నేటి శుభోదయ :** తాడేపల్లిగూడెం రూరల్ మండలం నందమూరి గ్రామం వైసీపీ కార్యకర్త తమ్ముబత్తుల వెంకటేశ్వరరావు కుటుంబాన్ని శనివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం పెంటపాడు మండలం బి. కొండేపాడు గ్రామానికి చెందిన గోడె శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల అకాల మరణం చెందారు. శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గుండుమోగుల సాంబయ్య, అడ్వకేట్ గాజుల గోపికృష్ణ, మిరియాల శేషు, శిర్రాపు శాంత కుమార్ మరియు ఆయా గ్రామాల వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుబలు తమ హక్కులు సాధించుకోవడానికి పోరాటం చేయాలి

- **వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబలకు రాజకీయ పార్టీలు అధిక సీట్లు ఇవ్వాలి**
- **కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె మల్లికార్జున, దొనస్వామి, రిటైర్డ్ జడ్జ్ క్రిష్టప్ప**





**అనంత పురం బ్యూరో ఆగస్టు 08 , నేటి శుభోదయ :** అనంతపురం నగర సమీపంలో ఉన్న శ్రీ భక్త కనకదాస కళ్యాణ మండపం నందు (గుత్తిరోడ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుబ, కురుమ సంఘం జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె. మల్లికార్జున వారి చేతుల మీదుగా కమిటీ సభ్యులను అధికారికంగా ప్రకటించారునూతనంగా నియమితులైన అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు వివరాలు ఇలా ఉన్నాయి.అనంతపురం జిల్లా అధ్యక్షులు : కురుబ దొనస్వామి..ప్రధాన కార్యదర్శి:బులగొండ మనోహర్ ఉపాధ్యక్షులు : పట్నం పణింద్ర, బ్యాల్ల శివప్రసాద్, బెళుగురి ఈశ్వరయ్య కార్యదర్శి:.మైలవరం సుధాకర్ కోశాధికారి :బుల్లె ఈశ్వరయ్య కురుబ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ బిల్లే మంజునాథ..కురుబ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి: గుండ్లమడుగు రవి ...మహిళా జిల్లా అధ్యక్షులు: కురువ విజయలక్ష్మి మల్లికార్జున (అడ్వకేట్)జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు:పేట భాను ప్రకాష్★కురుబ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు: బండి బాలు★ఉపాధ్యక్షులు : మల్లెల బాలకృష్ణ, పట్నం భార్గవ్ ప్రధాన కార్యదర్శి: చిరుతల ఆనంద్,కార్యదర్శి:జోగి ప్రతాప్, ఆవుల రామచంద్ర, కురుబ మైలారి అధికార ప్రతినిధి: బ్యాల్ల లక్ష్మీ నారాయణ .రాప్తాడు నియోజకవర్గం యువత అధ్యక్షులు జానగొండ శివ దత్త కుమార్ఉపాధ్యక్షులు:గంజి విజయ్ కుమార్సింగనమల నియోజకవర్గం యువత అధ్యక్షులు: బండి నరేష్ .నూతనంగా నియమితులైన నియోజకవర్గం కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధి, కురుబ ,కురుమ సమాజ హక్కుల పరిరక్షణ, యువతకు మార్గదర్శనం సామాజిక సేవలో ముందుండి పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ తాను కురుబ కులంలో ఇంత స్థాయికి ఎదగడం గర్వంగా ఉందన్నారు. తాను మండల స్థాయి అధ్యక్షునిగా, సింగిల్ విండో ప్రెసిడెంట్గా, నియోజకవర్గ కన్వీనర్ గా ఎంపిక చేయడానికి ప్రధాన కారణం కురుమ కులస్తులే నని అన్నారు. ప్రస్తుతం కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నిక కావడానికి మాజీ ప్రజా ప్రతినిధులు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు మద్దతు వల్లే కర్నూల్ లో నిర్వహించిన కురుబ మహాసభలో తనను కురువ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కురుబ సంఘం నేత రిటైర్డ్ జడ్జ్ క్రిష్టప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో కురుబ కులస్తుల జనాభా అధికంగా ఉందని రాయలసీమతో పాటు వివిధ జిల్లాలలో మొత్తం కలిపి ఏపీలో 25 లక్షల పైచిలుకు కురుబలు ఉన్నారని అలాంటి కులంలో పుట్టడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. అనంతపురం జిల్లాలో దాదాపు ఎనిమిది లక్షల మంది కురుబ కులస్తులు ఉన్నారని తెలిపారు. దామాషా ప్రకారం కురుబ కులస్తులకు పదవులు అందడం లేదన్నారు. మన హక్కులు సాధించుకోవడానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు గా నియమితులైన దొనస్వామి మాట్లాడుతూ కురుబలు చాలా కష్టపడతారని మంచి తెలివైనవారు ఉన్నారని ప్రస్తుతం ఉద్యోగాల్లో, వ్యాపార రంగంలో, చదువుల్లో కురుబ కులస్తులే ఎక్కువగా ఉన్నారన్నారు. ప్రభుత్వం కురుబ లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్షులు దొన స్వామి , యువజన విభాగం అధ్యక్షులు గా నియమితులైన వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, గవ్వల రామకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాంజనేయులు, మాధవ్, కురువ సంవత్సర జిల్లా అధ్యక్షులు అస్వర్త నారాయణ, కురుబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీళ్ల పాల రాజగోపాల్, తాడిపత్రి నియోజకవర్గం ఉపాధ్యక్షులు రామయ్య గారు (మాజీ సర్పంచ్) రాయదుర్గం నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు, కోటి బసవ, సింగనమల నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు పట్నం నగేష్, కళ్యాణ్ దుర్గం అధ్యక్షులు బోరంపల్లి రామాంజనేయులు, రాప్తాడు నియోజవర్గం అధ్యక్షులు బుల్లె రామాంజనేయులు, ఉరవకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మరి స్వామి j జిల్లా కురబ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## జన సముద్రంగా మారిన శ్రీ జగన్మాత సన్నిధి



**విజయవాడ, ఆగస్టు 8 , నేటి శుభోదయ :** శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్రకీలాద్రి పై ఆషాఢ సారె 25వ రోజు శనివారం శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులతో జన సముద్రంగా మారింది. సాయంత్రం 5 గంటల వరకు 59 సారె బృందాలు రాగా 21,342 మంది భక్తులు సారె ను సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసారు. సారె బృందాలకు ఉచిత దర్శనంతో పాటు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసారు. ఆలయ ఈవో శీనా నాయక్ సారె బృందాల సభ్యులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు. దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం వారు కూడ సారె సమర్పించారు. ఆలయం ఈఈ రమాదేవి, డి ఇఇ అశోక్ కుమార్, రవీంద్ర తదితరులు జమ్మి దొడ్డి నుండి ఊరేగింపు గా దేవస్థానంకు చేరుకున్నారు.ఆలయ ఈవో శీనా నాయక్ ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య వారిని స్వాగతించారు. శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం 6వ అంతస్తులో సారె సమర్పించారు.

## నేడు రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ పై వ్యతిరేక అవగాహనా ర్యాలీ

**గుడివాడ, ఆగష్టు 8 , నేటి శుభోదయ :** నశా ముక్త్ యువ ఫర్ వీక్షిత్ భారత్ సంకల్పనతో రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం గుడివాడ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఆదివారం డ్రగ్స్ పై వ్యతిరేకంగా అవగాహనా ర్యాలీ ని నిర్వహిస్తున్నామని గుడివాడ ఏరియా కమిటీ నాయకులు తెలిపారు.ఎన్. టి. ఆర్. స్టేడియం ఎన్. టి. ఆర్. విగ్రహం నుంచి ర్యాలీ ని నిర్వహిస్తున్నామని తెలిపారు.అభియాన్ పేరున 100 ఆదివారాల పాటు డ్రగ్స్ మీద యుద్ధం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ప్రకటించారని, 9 వ తేదీ 2వ ఆదివారం ఈ కార్యక్రమం జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు గ్రామీణ వైద్యులు ఈ కార్యక్రమాన్ని ఒక ర్యాలీగా చేయాలని సూచన చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశం ప్రకారం, లంక దాసరి సూచన మేరకు ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడు, వైద్యురాలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతున్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తజనం ఆషాఢ సారె బృందాలతో కొండపై పండుగ వాతావరణం



**విజయవాడ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** ఇంద్రకీలాద్రి క్షేత్రం శనివారం జన సముద్రంగా మారింది. ఆషాఢ మాస ఉత్సవాల వేళ ఉదయం 6 గంటల నుంచే ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో నిండిపోయాయి. ఘాట్ రోడ్,శ్రీ కనకదుర్గ నగర్ మార్గాల ద్వారా కొండపైకి భక్తులు ప్రవాహంలా తరలివచ్చారు. అంచనాలకు మించిన ఈ రద్దీని ఎదుర్కొనేందుకు ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ ఆధ్వర్యంలో ఆలయ యంత్రాంగం, వన్ టౌన్ పోలీసులు సమర్థవంతమైన రక్షణ చర్యలు చేపట్టారు.రద్దీ అనుసరించిక్యూ లైన్లలో నిరీక్షించే సామాన్య భక్తులకు వీలైనంత వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా దేవస్థానం వారు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 3వరకు వరకు అన్ని రకాల దర్శన టిక్కెట్లను రద్దు చేసి, అన్ని క్యూ లైన్లను ఉచిత దర్శన లైన్లుగా మార్చివేసారు.ఎండ తీవ్రత వల్ల భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకే సంచార నీటి డబ్బాల ద్వారా చల్లని తాగునీటిని అందించారు. చంటి బిడ్డల తల్లులు, వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక లైన్ లో దర్శనంకు అనుమతించారు.కుటుంబం నుండి తప్పిపోయిన వృద్ధురాలను ఈవో శీనా నాయక్ గుర్తించి,మైక్ ప్రచారం చేయించి వారి కుటుంబం చెంతకు చేర్చారు.

## శాంతి హాస్పిటల్‌లో ఆకస్మిక తనిఖీ. పనిచేయని అగ్నిమాపక పరికరాలపై అధికారుల ఆగ్రహం




**విజయవాడ, ఆగస్టు 8 , నేటి శుభోదయ :** విజయవాడ నగరంలో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ నిబంధనలు, పరికరాల పనితీరుపై విజయవాడ నగరపాలక సంస్థ ఫైర్ విభాగం ప్రత్యేక దృష్టి సారించింది. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం నక్కల రోడ్డులోని శ్రీ శాంతి హాస్పిటల్లో రిజినల్ ఫైర్ ఆఫీసర్ సి. హెచ్ రత్న బాబు, సిబ్బందితో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించగా, కొన్ని ఫైర్ సేఫ్టీ పరికరాలు పనిచేయని స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అత్యవసర సమయంలో అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున, పరికరాలను ఎప్పటికప్పుడు పనిచేసే స్థితిలో ఉంచడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు.హాస్పిటల్ వంటి ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, అగ్నిమాపక పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అవసరమైన సర్వీసింగ్, నిర్వహణ చేపట్టాలని సూచించారు. అలాగే అత్యవసర నిష్క్రమణ మార్గాలు అందరికీ స్పష్టంగా కనిపించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో రోగులు, సిబ్బంది మరియు సందర్శకులను సురక్షితంగా తరలించేందుకు తగిన ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో పరికరాలను ఎలా వినియోగించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే అంశాలపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. సిబ్బందికి తరచూ ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు, మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు.నగరంలోని ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, సంస్థలు మరియు ఇతర ప్రజా వినియోగ ప్రదేశాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా పాటించేలా తనిఖీలు కొనసాగుతాయని ఫైర్ విభాగం అధికారులు తెలిపారు.ఈ తనిఖీలో వీఎంసీ ఫైర్ విభాగం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొండా ఉమా మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఏ. షరీఫ్




**అనంత పురం ఆగస్టు 08, నేటి శుభోదయ :** డీఎస్సీ–2025 నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపు మేరకు గత మూడు రోజులుగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఎస్కేయూ) ప్రధాన ముఖ ద్వారం వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు నేటితో విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన రాప్తాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామి రెడ్డి గారు, దీక్షలో పాల్గొన్న నిరుద్యోగులు, విద్యార్థులు, యువతకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.ఈ సందర్భంగా తోపుదుర్తి ఆత్మారామి రెడ్డి మాట్లాడుతూ.. డీఎస్సీ–2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై కూటమి ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం సరికాదని, బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్ర రూపం దాల్చేలా చేస్తామని ఆయన హెచ్చరించారు. నిరుద్యోగులు, విద్యార్థులు, యువతకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.అలాగే ఈ నెల 10వ తేదీ, సోమవారం నిర్వహించనున్న భారీ ర్యాలీలో నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుంది...

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం



**విజయవాడ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** గవర్నరుపేటలోని, స్వాతంత్రసమర యోధుల భవనంలో శనివారం ఉదయం మానవతా ఉమ్మడి కృష్ణా జిల్లా 2026–27 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపకులు, సెంట్రల్ కమిటీ చైర్మన్ ఎన్ రామచంద్రారెడ్డి, సభాధ్యక్షులుగా కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ అధ్యక్షులు ఉమ్మడి కృష్ణా జిల్లా, విశిష్ట అతిథులుగా మారుబోయిన కోటేశ్వరరావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉమ్మడి కృష్ణా జిల్లా చైర్మన్ సెంట్రల్ కమిటీ, రాష్ట్ర కన్వీనర్, డా॥ అవటాల రామాంజుల రెడ్డి సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులుగా దావులూరి సాంబశివరావు, కార్యదర్శిగా జన్యావుల వీర వెంకట సత్యనారాయణ, ట్రెజరర్ గామడుపల్లి బాలకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా పి.శ్రీరామ్, సహాయ కార్యదర్శిగా తలారి వేణుగోపాల కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా విద్య – ఈమని శేషయ్య శాస్త్రి, వైద్యం – చలువాది వెంకట మోహనరావు, అవేర్నెస్ – నూకల శ్యామలరావు గుప్తా, ఎమర్జెన్సీ – పి శ్రీనివాసరావు లు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్. రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మానవత విజయవాడ శాఖ ఎన్. రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఇద్దరు విద్యార్థులకు 15 వేల రూపాయలను, ఒక రిక్ష కార్మికుడికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పొట్లూరి వీర శేషగిరిరావు చైర్మన్ ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ, శ్రీమతి దండమూడి జయలక్ష్మి చైర్మన్ ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ,ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చుండూరు కృష్ణ మోహన్ దాస్ వ్యవస్థాపకులు శ్రీ బాలాజీ అనాధ, నిరాశ్రయ నిరుపేదల సేవా సంస్థ, నందిగం రఘునాథం అధ్యక్షులు మానవత విజయవాడ శాఖ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా వేమూరి బాబు రావు ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్, విజయవాడ శాఖ పగిడిపల్లి రాము చైర్మన్, ముప్వ శైలజ ట్రెజరర్, సహాయ కార్యదర్శి రంగు వెంకట దుర్గా ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, జవ్వాజి శ్రీనివాస్ రావు, ఎన్. సుమతి, పగిడిపల్లి జోత్స్న దేవి, సిహెచ్ .రమాదేవి,మెడికల్ రాజు, టి. అనిల్ కుమార్, రవీంద్ర ప్రసాద్, కుమార్, అన్ని జిల్లాల నుంచి మానవత కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ నేరగాళ్ల ముఠా

- బీసీలను గండెల్లో పెట్టుకుంటున్నాంప్రజల ఆశలు నిలబెట్టుకుంటూ పాలిస్తున్నాం విక్రయిస్తారు : యార్లగడ్డ
- కుర్చీ కోసమే జగన్ అరాచక యాత్రలు
- సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలి తీసుకుంటున్నారు



**మంగళగిరి/అమరావతి ఆగస్టు 08 , నేటి శుభోదయ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల నుంచి ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు శ్రమిస్తుంటే, అధికారం కోసం తన క్రిమినల్ బ్యాచ్ తో జగన్ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలిపెడుతున్న నేరగాళ్ల ముఠా వైసీపీ అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీని పునాదులతో సహా భూస్థాపితం చేయాలని ప్రజలకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పరిశ్రమలను ఆహ్వానిస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేస్తున్నారన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు ఊరికే రావని, సీఎం చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలొస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టులు నిర్మిస్తూనే.. ఒకవైపు 'రైజింగ్ రాయలసీమ', మరోవైపు ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాంగత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మంత్రి సవిత మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్, సంపూర్ణ మద్యపాన నిషేధం, రూ.3 వేల పెన్షన్ అంటూ ప్రజలను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. వచ్చేవారిని బెదిరించి, ఉన్న పరిశ్రమలను తరిమేసి రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కినెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందన్నారు. హత్యా రాజకీయం, విధ్వంసం, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించింది. బడుగు, బలహీన వర్గాలు, దళితులపై దౌర్జన్యాలు చేస్తూ రాష్ట్రాన్ని భూస్థాపితం చేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రానికి స్పష్టమైన రాజధాని ఉండాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మి కూటమికి సంపూర్ణ మెజారిటీ కట్టబెట్టారన్నారు. ప్రజలు ఏ ఆశతోనైతే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు.బీసీలను గుండెల్లో పెట్టుకుంటున్నాంబడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్మోహన్ రెడ్డి వాడుకున్నారన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. నాటి మహానాయకుడు నందమూరి తారక రామారావు కాలం నుంచి నేటి లోకేష్ వరకు టీడీపీ ఎల్లప్పుడూ బలహీన వర్గాలను గుండెల్లో పెట్టుకుని ఆదుకుంటోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఈ రెండేళ్ల కూటమి సుపరిపాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం పరుగులు పెడుతోంది. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నాం. జగన్ కు సొంత పార్టీ కార్యకర్తలే పావులు... శవయాత్రలు, పాదయాత్రల పేరుతో జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకునేలా రెచ్చగొడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ విషయాన్ని గ్రహించి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు ఒక్కసారి ఆలోచించుకోవాలి. మీరు పాము పడగ కింద ఉన్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను వాడుకోవడం జగన్ కు అలవాటుగా మారిందన్నారు. వైసీపీ అంతర్గత విభేదాలతో జయవర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్, రాంబాబు, కడపలో జగన్ మేనమామ చేతుల్లో దస్తగిరి, మాచర్లలో పిన్నెల్లి వెంకట్రామరెడ్డి ముఠా చేతిలో చెన్నారెడ్డి బలయ్యారన్నారు. వివేకానంద రెడ్డి హత్య విషయం అందరికంటే ముందే జగన్‌కే తెలుసని వైఎస్ సునీత ఆనాడే తెలిపారన్నారు. అధికారం కోసం సొంత బాబాయినైనా, నమ్ముకున్న కార్యకర్తనైనా బలి తీసుకోవడానికి వైసీపీ వెనుకాడదని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు.జగన్ రెడ్డి పని అయిపోయినట్లేనా...?★వైసీపీ అనేది ఒక రాజకీయ పార్టీ కాదని, అది నేరస్తుల ముఠా అని మంత్రి సవిత మండిపడ్డారు. పలాసాలో పేద గొర్రెల కాపరి, నిరుపేద కుటుంబానికి చెందిన దానయ్య యాదవ్‌ను పొట్టనబెట్టుకుంటే, ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదన్నారు. పైగా హంతకులను కలిసి భరోసా ఇస్తున్నారన్నారు. 'చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు దాటాయంటూ జగన్ అపహాస్యం చేయడం సరికాదన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబు, జోగి రమేష్ వయసెంత..మీ వయస్సు అయిపోయింది కదా... మీ పని అయిపోయినట్లేనా.. కుర్చీ ఎక్కడానికి, పదవులు అనుభవించడానికి మీ వయసులు సరిపోతాయా' అని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు అని చిన్నచూపు చూస్తూ, నిందితులను కాపాడేందుకు ప్రయత్నించడం బీసీ, బడుగు, బలహీన వర్గాల పట్ల జగన్‌కున్న అసలైన నైజానికి నిదర్శనమని బయటపడిందన్నారు. జగన్ శ్రీకాకుళం పర్యటనలో వైసీపీ నేత చింత రవి ఏకంగా విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా పోలీసుపైనే దౌర్జన్యానికి పాల్పడితే, మాజీ మంత్రి అంబటి రాంబాబు చట్టాన్ని గేలిచేస్తూ పోలీసులపై నిత్యమూ దాడికి దిగుతున్నారన్నాని మంత్రి సవిత మండిపడ్డారు.గొడ్డలి పార్టీని భూస్థాపితం చేయండి★ బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో ఎదిగడానికి తెలుగుదేశం పార్టీయే పునాది వేసిందని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రెండేళ్లలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా సాగుతున్నాయన్నారు. వైసీపీ రెచ్చగొట్టే రాజకీయాలను బడుగు వర్గాలు తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే నేడు దేశంలోనే అత్యధికంగా పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తరలివస్తున్నాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఎక్కువగా లబ్ధి పొందేది బడుగు, బలహీన వర్గాల యువతేనని తెలిపారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే. కుల మతాలకు అతీతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ మెగా డిఎస్సీ ద్వారా వేలాది మంది బీసీ, నిరుపేద నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే, అలజడులు రేపే గొడ్డలి పార్టీ ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలని మంత్రిసవిత పిలుపునిచ్చారు.

## గాడాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాల నిర్మాణానికి దాతల విరాళాలుకు ఆహ్వానం..!!

**కోరుకొండ. ఆగస్టు 8, నేటి శుభోదయ :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం గాడాల గ్రామంలో శ్రీ వినాయక, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధి సుతాపల్లి శ్యామలరావు తెలిపారు. శ్యామలరావు తన నివాసంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.గ్రామంలో నిర్మిస్తున్న ఈ ఆలయాల నిర్మాణ కార్యక్రామానికి భక్తులు, దాతలు ఉదారంగా స్వచ్ఛందంగా విరాళాలు అందజేసి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. దాతలు ఇచ్చే రూ.100 నుండి ఎంత మొత్తానికైనా వెంటనే రసీదు అందించబడుతుంది. ప్రత్యేక గుర్తింపు: పది వేల పై నుంచి రూ.1,00,000 (లక్ష రూపాయలు) లేదా అంతకంటే ఎక్కువ విరాళం అందించిన దాతల పేర్లను ఆలయ ఆవరణ లోని పాలరాతి ఫలకంపై శాశ్వతంగా చెక్కిస్తామని వెల్లడించారు.విరాళాల సేకరణ.. విరాళాలను స్వయంగా ఆలయం వద్ద ఉన్న శ్యామలరావుకి అందజేయవచ్చు లేదా డిజిటల్ విధానంలో PhonePe ద్వారా కూడా పంపవచ్చని తెలియజేశారు. త్వరలో ఆలయాల నమూనా తో కూడిన కర



పత్రాలు, కమిటీ సభ్యులతో దాతలను స్వయంగా కలుసుకోవడం జరుగుతుందని శ్యామలరావు వెల్లడించారు.

# రాజానగరంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..!

**కోరుకొండ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** రాజానగరం నియోజకవర్గానికి చెందిన పలువురుకి వైద్యం అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ లబ్ధిదారులకు అందజేశారు. శనివారం రాజానగరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.లబ్ధిదారుల వివరాలు.. దివాన్ చెరువు గ్రామానికి చెందిన తండ్రింగి వర లక్ష్మి కి రూ. 36,327 లు, మట్ట దుర్గ ప్రసాద్ కి రూ. 44,695 –, పిల్లి సూరిబాబుకి రూ. 33,000 – లు. ఫరిజల్లిపేట గ్రామానికి చెందిన నల్లజర్ల రామకృష్ణకి రూ. 1,90,230 లు.., కానవరం గ్రామానికి చెందిన రామిశెట్టి నాగ మునింద్రకి రూ. 46,084 లు చెక్ లను అందజేశారు. అదేవిధంగా సంగిశెట్టి శ్రీనుకి రూ. 15,180 లు, లాలాచెరువు గ్రామానికి చెందిన విత్తనాల సతీష్ కుమార్కి రూ. 1,84,540 లు, ఆనెం పోసిరత్నం కి రూ. 36,739 లు.. నందరాడ గ్రామానికి చెందిన మేడిశెట్టి సరస్వతికి రూ. 39,729 లు.. పాత వెలుగుబంధ గ్రామానికి చెందిన సుంకర వెంకన్న కి రూ. 27,752 లు.. పాత తుంగపాడు గ్రామానికి చెందిన బచ్చు చక్రమ్మకి రూ. 30,786 లు.., రాధేయపాలెం గ్రామానికి చెందిన సోడసాని కనకదుర్గకి రూ.50,295 లు, మద్దినాల సూర్యకాంతంకి రూ. 22,074 లు, రాజానగరం గ్రామానికి చెందిన గోపినీడి దొర ప్రసాద్ కి రూ. 41,084, బాదంపూడి రమణకి రూ. 30,609 లు, షేక్ నూర్జహాన్కి రూ. 18,819 లు, అందజేశారు.అలాగే సంపత్ నగరం గ్రామానికి చెందిన నల్ల పట్టాభి రమణ కి రూ. 69,782 లు, సీతారామపురం గ్రామానికి చెందిన మడక శిరీషకి రూ.





40,917 లు, సూర్యారావుపేట గ్రామానికి చెందిన బస విజయలక్ష్మి కి రూ. 59,403 లు, వెలుగుబంధ గ్రామానికి చెందిన నల్లమోలు అమ్మాజీకి రూ. 30,028 లు, ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నేడు విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగపు అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి**

**విజయవాడ, ఆగస్టు 8 , నేటి శుభోదయ :** ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగపు అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి తెలిపారు. విజయవాడ లోని రాష్ట్ర సంఘ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ఈ సమావేశాన్ని నిర్వహించమున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగుల హక్కుల సాధన, సంఘటిత శ్రమ, సామాజిక ప్రగతి సాధనే లక్ష్యంగా ఈ సదస్సు సాగనుందని, ఈ ప్రతిష్ఠాత్మక సమావేశానికి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సారథి కె.ఆర్. సూర్యనారాయణ నాయకత్వంలో సభా నిర్వహణ బాధ్యత వహించనున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారికి కల్పించాల్సిన వసతులు, సంఘంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈ సమావేశంలో కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.



# 90వ వార్డు బాజీ జంక్షన్ నుండి బుచ్చిరాజుపాలెం వరకు ఎమ్మెల్యే గణబాబు ప్రచారం...

**విశాఖపట్నం, ఆగస్టు : 08 నేటి శుభోదయ :** "2 ఏళ్ల నమ్మకం... అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం విశాఖ పశ్చిమ నియోజకవర్గం 90వ వార్డు పరిధిలోని బాజీ జంక్షన్ నుండి బుచ్చిరాజుపాలెం గవరవీధి మెయిన్ రోడ్డు వరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే గణబాబు పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రభుత్వ ప్రగతి నివేదికను అందజేశారు. బాధితుల ఇళ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ (సీఎం ఆర్ ఎఫ్ ) చెక్కుల అందజేత:ఈ పర్యటనలో భాగంగా వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్ ) నుండి మంజూరైన సహాయక చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఎమ్మెల్యే గణబాబు స్వయంగా అందజేశారు:★ బాజీ జంక్షన్‌కు చెందిన మల్లి నూకరత్నం కుటుంబానికి (దివంగత ఎం. గోవింద్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం) ₹1,00,000 చెక్కును అందజేశారు.★



బుచ్చిరాజుపాలెంకు చెందిన కోనాల దివ్యా దీవెన గారికి మంజూరైన ₹1,13,126 ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు.★ బాజీ జంక్షన్‌కు చెందిన గిడుతూరి రమేష్ గారికి మంజూరైన ₹37,465 ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అర్హులకు సీఎం సహాయ నిధి ద్వారా నిరంతరం వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొమ్మిది రమణ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అపర్ణ ప్రసాద్, వార్డు అధ్యక్షులు అరుణ్, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే 'డీఎస్సీ' అక్రమాలకు బీజం

- అసోసియేషన్లలో చక్రం తిప్పిన కూటమి నేతలు
- డీఎస్సీ నియామకాల మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు
- ఫీజురీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి ఎప్పుడు చెల్లిస్తారు?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్న



**అనంతపురం బ్యూరో, ఆగస్టు 8, నేటి శుభోదయ :** డీఎస్సీ–2025కు సంబంధించి అక్రమాలకు స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే బీజం పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఆయా అసోసియేషన్లలో అధికార పార్టీ నేతలే ఉన్నాయని, వారి ప్రమేయంతోనే స్పోర్ట్స్ కోటాలో అక్రమాల జరిగాయన్నారు. డీఎస్సీ అక్రమాలతో పాటు విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, లీగల్ సెల్, సోషల్ మీడియా, ఐటీ, బూత్ కమిటీ, ప్రచారం విభాగం, వాణిజ్య విభాగాలతో పాటు 24వ డివిజన్ నుంచి 50వ డివిజన్ల వరకు, రుద్రంపేట, అనంతపురం రూరల్ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. ముందుగా రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలకు నిరసనగా శిబిరం వద్ద శాంతి కపోతాలను అనంత వెంకటరామిరెడ్డి ఎగురవేసి రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాక మెరిట్ జాబితాను ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. స్పోర్స్ కోటాలో బేరసారాలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 6100 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే అప్పట్లో 25 వేల పోస్టులున్నాయి, వాటిని భర్తీ చేయాలంటూ టీడీపీ నేతలు ఆందోళనలు చేశారన్నారు. తీరా కూటమి అధికారంలోకి వచ్చాక 6100 పోస్టుల నోటిఫికేషన్‌ను రద్దు చేసి 16 వేల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తీరా నియామక ప్రక్రియలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. డీఎస్సీలో అన్యాయానికి గురైన వారి తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుంటే చంద్రబాబు, అధికార పార్టీ నేతలు చులకనగా మాట్లాడుతున్నారని తెలిపారు. డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ కన్వీనర్‌ను పక్కన పెట్టి ఎస్సీఆర్టీ డైరెక్టర్‌కు పరీక్షల నిర్వహణ ఇవ్వడంలో లోగుట్టు ఏముందన్నారు. తాము ఆందోళనలు చేస్తుంటే గొంతునొక్కాలని ప్రయత్నిస్తున్నారని, అక్రమ అరెస్టులు, కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్‌కానిస్టేబుల్, గ్రూప్ 2 ఇతరత్రా పోస్టులు ఖాళీగా ఉన్నా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం..ప్రిపేర్ అవ్వండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని తెలిపారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనన్నారు. కర్నూలులో టీచర్లతో నిరసనలు చేయిస్తున్నారని, తాము అర్హులైన అభ్యర్థులకు వ్యతిరేకం కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎలాంటి అర్హత లేకుండా స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాలో కొంత మంది ఉద్యోగాలు పొందారని.. పరీక్షల నిర్వహణలో లోపాలను తాము ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి 470 మంది జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లు ఉన్నారంటూ అధికార పార్టీ నేతలు విమర్శించడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. అలా విమర్శలు చేస్తున్న వారు పక్కన ఎవరెవరు ఉన్నారో చూసుకోవాలని చురకలంటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు దాటిందని, ఫీజురీయింబర్స్‌మెంట్ కింద రూ.9500 బకాయిలు చెల్లించాలని కోరడం తప్పా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఎందుకు ఇవ్వలేదన్నారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి అక్రమాలు జరగకపోతే.. నిజంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. డీఎస్సీ అక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న సమయంలో పాఠశాల విద్య సెక్రటరీ కోన శశిధర్‌ను, జీఏడీ స్పెషల్ సీఎస్ రావత్‌లను హఠాత్తుగా ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. ఇదే సమయంలో గతంలో టీటీడీలో పని చేసిన శ్యామలరావును పాఠశాల విద్య సెక్రటరీగా ఎందుకు తీసుకొచ్చారు? ఇప్పుడు ఆయనతో ఎలాంటి కథలు చెప్పించబోతున్నారు? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఎక్కడకు వెళ్లినా గంజాయి బ్యాచ్.. గంజాయి బ్యాచ్ అంటున్నారని.. నిజంగా రాష్ట్రంలో గంజాయి దొరుకుతుంటే ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని అన్నారు. అధికార పార్టీ నేతలు నోరుంది కదా అని ఎలాపడితే అలా మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ రోజుతో రిలే నిరాహార దీక్షలు మాత్రమే ముగుస్తాయని, తమ ఉద్యమం కాదని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన డీఎస్సీ అక్రమాలపై అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ నుంచి పాతూరులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారంపై ప్రత్యేక చర్యలువైసీపీ నిర్లక్ష్యం వల్లే సమస్య తీవ్రతరం



**విజయవాడ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** తూర్పు నియోజకవర్గంలో ప్రధాన సమస్యల్లో ఒకటైన భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి కాలువ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీల నిర్వహణపై ఏమాత్రం దృష్టి పెట్టకపోవడం వల్లనే ఇప్పుడు సమస్య తీవ్రతరం అయ్యిందన్నారు. శనివారం ఉదయం తూర్పు లోని 12వ డివిజన్‌లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అక్కడి నివాసితులను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్‌లో జరుగుతున్న టీడీపీ డోర్–టు–డోర్ కార్యక్రమంలో గద్దె పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రహదారులు చాలా చక్కగా నిర్మాణం చేశామన్నారు. కాని ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్యల తీవ్రంగా ఉందని, అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి పరిష్కరించాల్సిందిగా ఆదేశించామన్నారు. గత ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కాలువలో పూడిక తీయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో ఏ ఒక్క చోటా కూడ కాలువలో పూడిక తీయలేదని, పూడిక అనేది ఉంటుందని, దానిని తొలగిస్తేనే డ్రైనేజీలో నీరు పారుదల సక్రమంగా ఉంటుందనే విషయం కూడా వారికి తెలియదని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పూడిక తీయాల్సి ఉంటుంది, కాని వైసీపీ హాయంలో ఐదు సంవత్సరాల్లో ఒక్క సారి కూడా పూడిక తొలగించలేదన్నారు. సైడు కాలువలు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని నగరంలోని ప్రజాప్రతినిధులు అందరూ కలిసి అడిగనట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఆయన వెంటనే స్పందించి డిపీఆర్ రూపొందించి తీసుకువస్తే నిధులు మంజూరు చేస్తామని చెప్పారన్నారు. ప్రస్తుతం డీపీఆర్‌ను సిద్ధం చేసే పనులో అధికారులు ఉన్నారని, డీపీఆర్ సిద్ధం అవ్వగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి నిధులు మంజూరు చేయించుకుని పనులు చేపడతామని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీమ్, పొట్లూరి శివ సాయి, ముమ్మనేని ప్రసాద్, పఠాన్ హయత్ ఖాన్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, మాదాల చిన్నతల్లి, అన్వర్, మేదరమెట్ల నారాయణ, బుర్రా బాలు, కోడి సాంబశివరావు, అక్బర్, శ్రీనివాస్, వీరమాచినేని రంగారావు, పఠాన్ బాజీ, రాజేశ్వరి, ఈఈ రామారావు, డీఈ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## విద్య తోనే ప్రతి ఒక్కరికి సమాజంలో పేరు ప్రతిష్టలు




**అనంత పురం ఆగస్టు 08, నేటి శుభోదయ :** అనంత పురం నగరం స్థానిక ఎన్జీవో హోమ్ నందు జిల్లా రజక ఉద్యోగుల విద్యావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రజక విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం నకు సభాధ్యక్షులు గా జిల్లా రజక ఉద్యోగ విద్యావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. కమ్మన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డాక్టర్ ముత్యాలు తెలుగు లెక్చరర్, దోగురు శ్రీహరి అగ్రికల్చర్ ఆఫీస్ సూపరింటెండెంట్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ యువజన అధ్యక్షులు కుమార్,కవి రచయిత తెలుగు ఉపాధ్యాయురాలు నాగవేణి, రజక అభివృద్ధి సంస్థ నాయకులు ప్రభాకర్, రంగనాయకులు,బాలకంభన్న, ముత్యాలు, శివపురం రామన్న, దంపెట్ల శివయ్య, కడవకొల్లు సుధాకర్ బాబు, హరి, ప్రసాద్ మొదలగువారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కమ్మన్న మాట్లాడుతూ విద్యతోనే ప్రతీ ఒక్కరికి సమాజం లో గౌరవం పేరు ప్రతిష్టలు వస్తాయని విద్య వల్లనే మంచి ఉద్యోగం అధికారం హోదా పొందగలుగుతారని కావున ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు.ప్రతి వృత్తి చేసుకొనే రజకులందరు వారి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమం నందు ఇటీవల పదవతరగతి ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన 25 మంది విద్యార్థిని విద్యార్థులకు అవార్డులను అందించి పురస్కారాలను అందజేశారు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసు కమిషనర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## డాబర్ ఉత్పత్తుల నిషేధంపై స్టే...



**విశాఖపట్నం , ఆగస్టు 08, నేటి శుభోదయ :** తమ ఉత్పత్తుల పై '100% స్వచ్ఛత' అనే ప్రకటనలతో విక్రయించవద్దంటూ డాబర్ తేనె, ఆవునెయ్యి, నూనెల పై ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ విధించిన నిషేధం పై డిల్లీ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. ముందస్తు నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరకుండా నిర్ణయం తీసుకోవడంపై న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ చర్యను సవాల్ వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు, తదుపరి విచారణ వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# గుడివాడలో ‘ఇంటింటికి టీడీపీ’... ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే రాము

- ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.... తక్షణ పరిష్కారానికి చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే



**గుడివాడ ఆగస్టు 8 , నేటి శుభోదయ :** ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇస్తూ.. గుడివాడలో ‘ఇంటింటికి టీడీపీ’ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మమేకమయ్యారు.గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ‘ఇంటింటికి టీడీపీ’ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం 19వ వార్డులో ఎమ్మెల్యే రాము కూటమి శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. బస్టాండ్ సెంటర్‌లో కూటమి శ్రేణులు ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఐఎంఏ హాల్ రోడ్డులోని వ్యాపార దుకాణాలను సందర్శించిన ఎమ్మెల్యే రాము వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ థియేటర్, పరిసర ప్రాంతాల్లోని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ నిర్వాహకులు, మోటార్ మెకానిక్ గ్యారేజీల యజమానులు, కార్మికులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం సత్యనారాయణపురం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే రాము.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.వార్డులో రోడ్ల సమస్యను పరిష్కరించినందుకు పలువురు ప్రజలు ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రాము.. వార్డులో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తయిన వెంటనే తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ‘ఇంటింటికి టీడీపీ’ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని, గుడివాడ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాము పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.19వ వార్డులో రోడ్ల సమస్యను పరిష్కరించామని, తాగునీటి సమస్యను కూడా నూతన పైప్‌లైన్ ద్వారా త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గుడివాడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తమ ఇళ్లు, దుకాణాల వద్దకే వచ్చి ఎమ్మెల్యే రాము ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యేను పలువురు అభినందించారు.ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జనసేన నాయకులు సాయన రాజేష్,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, మజ్జాడ నాగరాజు, పోలాసి ఉమా,షణ్ముఖ రెడ్డి, కంచనపల్లి సుబ్రమణ్యం, యార్లగడ్డ సుధారాణి, లింగం ప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు,నిమ్మగడ్డ సత్యసాయి, కడియాల గణేష్, వంగపండు ఆదినారాయణ, నేరుసు కాశి, ముళ్ళపూడి రమేష్ చౌదరి, మున్వర్, మౌలాలి, దేవరపల్లి కోటి,లోయ విజయ్, ఆనంద్, ఇమాన్యుయల్, 19వ వార్డు నాయకులు వల్లభనేని రత్నా బాబు, అట్లూరి కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ వర్మ, నాంచారమ్మ, వేమూరి ప్రతిమ, శ్రీనివాసరావు, పట్టపు రాజు వెంకటేశ్వరరావు, రాజులపాటి రవిప్రసాద్, సూరి బాబు, పలువురు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 100% పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహణ





**విశాఖపట్నం , ఆగష్టు 08, నేటి శుభోదయ :** రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించిన మెగా డీఎస్సీ ప్రక్రియపై వైకాపా శ్రేణులు ఏ ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయని ప్రభుత్వ విప్ గణబాబు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ భర్తీకి సంబంధించిన అనేక అంశాలపై స్పష్టతనిచ్చారు.పాత్రికేయుల సమావేశంలోని ముఖ్యాంశాలు:★ అత్యంత పారదర్శకంగా పరీక్షల నిర్వహణ:దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఐఐటీ , జె ఈ ఈ పరీక్షలు నిర్వహించే టీసీ ఎస్ ఇ ఒ న్ ప్లాట్‌ఫామ్ ద్వారా, 256– బిట్ ఎన్‌క్రిప్షన్ భద్రతతో ఎటువంటి మానవ ప్రమేయం లేకుండా ఈ పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఇటువంటి సురక్షితమైన వ్యవస్థలో పేపర్ లీకేజీలు జరిగాయని మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనం.– రికార్డు స్థాయిలో పోస్టుల భర్తీ: అనేక కోర్టు కేసులు, అడ్డంకులు సృష్టించినప్పటికీ గౌరవ న్యాయస్థానాలు ప్రభుత్వ విధానాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను విజయవంతంగా భర్తీ చేసింది.పూర్తిగా ఆన్‌లైన్ విధానం: నోటిఫికేషన్ విడుదల నుండి మెరిట్ జాబితాలు, ఆన్సర్ కీలు, అభ్యంతరాల పరిష్కారం (గ్రీవన్సెస్ ), ఎంపిక ప్రక్రియ వరకు ప్రతీది అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాం. అభ్యర్థుల లాగిన్‌లకు, సెల్‌ఫోన్‌లకు నేరుగా ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారాన్ని అందించాం.– పరీక్షా పత్రాల గోప్యత:న్ సీ ఈ ఆర్ టీ నిపుణులతో అత్యంత భద్రత మధ్య 42,000 ప్రశ్నలను తయారు చేయించాం. న్ సీ ఈ ఆర్ టీ పర్యవేక్షణలోనే సిస్టమ్స్, పాస్‌వర్డ్‌లను రోజూ మారుస్తూ పరీక్షలు నిర్వహించాం. ఎలాంటి కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇందులో యాక్సెస్ ఇవ్వలేదు. రాండమైజేషన్ పద్ధతి ద్వారా ప్రతీ సెషన్‌లో ప్రశ్నపత్రాలు రూపొందించబడటం వల్ల లీకేజీకి ఏమాత్రం అవకాశం లేదు.★ చారిత్రాత్మక రోస్టర్ మరియు రిజర్వేషన్ల అమలు: రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ, మహిళలు, దివ్యాంగులు, స్పోర్ట్స్ కోటాలలో హారిజాంటల్ రిజర్వేషన్లను చట్టబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా అమలు చేశాం. రోస్టర్ పాయింట్లు, కమ్యూనిటీ, సర్టిఫికేట్ వెరిఫికేషన్ అన్ని పరిశీలించిన తర్వాతే తుది జాబితాలు రూపొందించబడ్డాయి.★ వైకాపా ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం: 2019లో అధికారంలోకి రాగానే 2,30,000 ఉద్యోగాలు ఇస్తామని, 23,000 టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి ఐదేళ్ల పాటు ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో జగన్ ప్రభుత్వం ఆడుకుంది. చివరకు ఎన్నికలకు రెండు నెలల ముందు 6,100 పోస్టులతో కంటితుడుపు నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురిచేశారు.★ తెలుగుదేశం పాలనలోనే అత్యధిక నియామకాలు: 1994 నుండి ఇప్పటివరకు నారా చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే ఉపాధ్యాయ నియామకాలు పెద్ద ఎత్తున జరిగాయి. గతంలో విద్యాశాఖ మంత్రి అసెంబ్లీలో ఇచ్చిన వివరాల ప్రకారమే తెలుగుదేశం ప్రభుత్వాల కాలంలోనే సుమారు 1,96,618 ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగింది.రాష్ట్ర ప్రగతి, యువత భవిష్యత్తే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుంటే, దానిని ఓర్వలేక వైకాపా నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం కుట్రలు చేస్తున్నారని గణబాబు మండిపడ్డారు. బహిరంగ చర్చకు సిద్ధమని లోకేష్ సవాల్ విసిరినా సమాధానం చెప్పలేని వైకాపా నేతలు, కేవలం రాజకీయ లబ్ధి కోసమే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని కోరారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## డీఎస్సీపై వైసీపీ తప్పుడు ప్రచారం. యువతను తప్పుదోవ పట్టించొద్దు

### - పేర్ని నాని, అవినాష్, వెల్లంపల్లి, మల్లాది విష్ణు వ్యాఖ్యలకు బొండా ఉమా కౌంటర్

**విజయవాడ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మెగా డీఎస్సీ అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో వైసీపీ నాయకులు అరాచకానికి పాల్పడుతూ, నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు, మెగా డీఎస్సీపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించినప్పటికీ, వైసీపీ నాయకులు చర్చకు ముందుకు రావడం లేదన్నారు.డీఎస్సీకి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా, లిఖితపూర్వకంగా పూర్తి స్పష్టత ఇచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానంలో భాగమైన బ్రిడ్జి కోర్సును కూడా వైసీపీ నాయకులు పేకాటతో పోల్చడం వారి అవగాహనలేమికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికే ఉద్యోగాల్లో చేరి నెలల తరబడి విధులు నిర్వహిస్తున్న వారిని ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ఇబ్బందులకు గురిచేయాలని చూడటం సరికాదన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మెగా డీఎస్సీ జరగకుండా అనేక న్యాయపరమైన వివాదాలు సృష్టించారని, యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేశారని ఉమా ఆరోపించారు. ప్రస్తుతం కూడా మెగా డీఎస్సీపై రాజకీయ లబ్ధి కోసం గందరగోళం సృష్టిస్తూ, నిరుద్యోగ యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ముత్యాలంపాడులో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, ప్రశాంతంగా ఉన్న విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గొడవలు సృష్టించే ప్రయత్నాలను సహించేది లేదని హెచ్చరించారు, దాడులు చేయడం తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా సమస్యలపై పోరాడటమే తమ విధానమని స్పష్టం చేశారు.కులాల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని వైసీపీ నాయకులకు సూచించారు, ఏ కులాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వివాదాల్లోకి లాగడం సరికాదన్నారు, వ్యక్తిగత విమర్శలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని ఉమా హితవు పలికారు.వైసీపీ నేతలు పేర్ని నాని, అవినాష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు తదితరుల వ్యాఖ్యలపై స్పందించిన బొండా ఉమా వ్యక్తిగత విమర్శలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. వైసీపీ శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ప్రజలకు ఇబ్బంది కలిగించేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే తగిన విధంగా స్పందిస్తామని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో నిరంతరం చర్చిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు. రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, అభివృద్ధిలో సెంట్రల్ నియోజకవర్గం ముందంజలో ఉందని ఉమా పేర్కొన్నారు.యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా, వాస్తవాలను ప్రజలకు వివరించాలి. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను వైసీపీ నాయకులు మానుకోవాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పైడి తులసి, బెజ్జం జైపాల్, పైడి శ్రీను, ఏలవర్తి శ్రీకాంత్, ఇప్పిలి మోహన్, మోతుక్కూరి కాసిం, బొలిశెట్టి శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.




## కాలవ ప్రాంత ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి, పరిష్కారానికి వేగవంతమైన చర్యలు, కోతులు, పాముల బెడదపై చర్యలు

- వాకింగ్ ట్రాక్, ధోబీ ఘాట్ అభివృద్ధికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** 25వ డివిజన్ అల్లూరి సీతారామరాజు వంతెన, కాలవ ఒడ్డు నుంచి (ఓల్డ్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్ రోడ్డు) "రెండేళ్ల నమ్మకం – సంక్షేమం, అభివృద్ధి" ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని శనివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నిర్వహించి ప్రజలను నేరుగా కలిశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ లోని 21 డివిజన్లలో టీడీపీ శ్రేణులు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటున్నారని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 24 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.పెన్షన్‌ను 3,000 నుంచి 4,000కు పెంచడం, "తల్లికి వందనం" పథకం ద్వారా అర్హులైన తల్లులకు ఆర్థిక సహాయం అందించడం, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి 24 నెలల్లో సుమారు 550 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, రైల్వే ఆర్ఓబీలు, రా వాటర్ ఫిల్ట్రేషన్ ప్లాంట్ తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు."ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా 25వ డివిజన్‌లో పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కూటమి నాయకులతో కలిసి కాలవ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నామని చెప్పారు. కోతులు, పాముల సమస్యతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, ధోబీ ఘాట్ శుభ్రత వంటి సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులను వెంటనే ఆదేశించి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించినట్లు చెప్పారు."అధికారం మాకు అలంకారం కాదు. ప్రజలకు సేవ చేసే బాధ్యత. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్య పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తాం" అని ఎమ్మెల్యే బొండా



స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మహిళ నాయకురాలు మాచర్ల పావని, డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపినాథ్, ప్రధాన కార్యదర్శి ఇనుకుల. సాయిబాబు, ఇంచార్జి kvsr సుబ్బారావు క్లస్టర్ ఇంచార్జి తుమ్మల పెంట శ్రీనివాస్, విజయ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ దొంగర ఆంజనేయులు, బీజేపీ నాయకులు ప్రవీణ్ జైన్, జనసేన నాయకలు పవన్ సాయి టీడీపీ బీజేపీ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవి కొండను అక్రమ మైనింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి ప్రజా సంఘాలు..

**విశాఖపట్నం, ఆగస్టు 8, నేటి శుభోదయ :** 09 పరవాడ మండలంలో దేశపత్రినిపాలెం రెవెన్యూలో 334 సర్వే నెంబర్లు దేవి కొండను అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు. విలువైన ఎర్రమట్టను 50 కోట్ల మేర అక్రమంగా తవ్వకాలు చేస్తుంటే మైనింగ్ రెవెన్యూ పోలీస్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా నాయకులు గని శెట్టి సత్యనారాయణ, సిపిఎం జిల్లా నాయకులు దేశ పత్రినిపాలెం మాజీ ఉప సర్పంచ్ వివి రమణ అన్నారు. శనివారం అక్రమ మైనింగ్ చేస్తున్న క్వారీను పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ నాశనం చేసి 50 కోట్లు విలువైన ఎర్రమట్టిను తరలించికుపోయిన నేరస్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుటమి నేతలు అండతో ఈ తవ్వకాలు సాగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. వెంటనే సమగ్ర విచారణ చేసి బరితెగించి తవ్వకాలు సాగిస్తున్న మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కొండ ఫార్మా కాలుష్యం నుండి దేశ పత్రినిపాలెం గ్రామానికి రక్షణ గోడగా ఉందని భవిష్యత్తులో ఈ కొండ నాశనం అయితే తీవ్రమైన కాలుష్యం ప్రజల అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడతాయని అన్నారు. మైనింగ్,రెవెన్యూ, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించి మైనింగ్ మాఫియా పై చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు. మైనింగ్ చెక్పోస్టులు ఏర్పాటు చేశామని గొప్పగా చెబుతున్న ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం మరి ఈ చెక్పోస్టుల ద్వారా ఎందుకు ఇంత మట్టి తవ్వకాలు సాగిస్తే ఎందుకు పట్టుకోలేకపోయారని అన్నారు. అంటే ప్రభుత్వం చెక్ పోస్ట్ లో ఉన్నవారు ఈ మట్టి మాఫియా గ్యాంగ్ కి అండగా నిలిచారా అనే కోణంలో కూడా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ కొండ మట్టి తవ్వకాలు సాగించడానికి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని ప్రజలు దీన్ని ముక్తకంఠంతో ఖండించారని గుర్తు చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదుచేస్తున్నట్లు సిఐటియు, సిపిఎం నేతలు తెలిపారు.



## సరైన టికెట్ లేకుండా రిజర్వేషన్ కోచ్లోకి వెళ్తే రూ.2వేలు ఫైన్!



**విశాఖపట్నం , ఆగస్టు 08, నేటి శుభోదయ :** రిజర్వేషన్ కోచ్లలోకి అక్రమ ప్రవేశాలను అరికట్టేందుకు దక్షిణ మధ్య రైల్వే కఠిన నిబంధనలు తెచ్చింది. సరైన టికెట్ లేకుండా రిజర్వుడ్ కోచ్లోకి వెళ్తే రూ.2,000వరకు జరిమాన విధించనున్నట్లు ప్రకటించింది. రిజర్వ్ ప్రయాణికులను అడ్డుకుంటే రూ.1,000 జరిమానా విధిస్తామని తెలిపింది. జరిమానా చెల్లించకపోతే కోర్టు ద్వారా రూ.3,000వరకు ఫైన్ పడుతుందని హెచ్చరించింది. జనరల్ టికెట్లతో రిజర్వేషన్ కోచ్లోకి రావద్దని స్పష్టంచేసింది.

## ఏపీలోని గిరిజన గ్రామాల్లో 905 కిలోమీటర్ల రోడ్లు..



**విశాఖపట్నం, ఆగస్టు 8 , నేటి శుభోదయ :** అమరావతి ఏపీ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో 'అడవి తల్లి బాట' కార్యక్రమం కింద ఇప్పటివరకు 905 కి.మీ. రహదారులను నిర్మించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయం తెలిపింది. తొలిదశలో 1,069 కి. మీ., రెండో దశలో 2,310 కి.మీ. రోడ్ల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారు. పెండింగ్ పనులపై అధికారులతో సమీక్షించిన పవన్.. పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.

## విజయ డెయిరీ చైర్మన్ పదవికి చలసాని రాజీనామా...

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే రాజీనామా చేసిన చలసాని ఆంజనేయులు



**విశాఖపట్నం , ఆగస్టు : 08, నేటి శుభోదయ :** రెండు గంటల పాటు ఆసుపత్రిలో చలసాని ఆంజనేయులుతో చర్చించిన మంత్రులు కొల్లు రవీంద్ర,కొలుసు పార్థసారథిపార్టీ ఆదేశాలతో చలసాని ఆంజనేయులు రాజీనామా చేశాడని ప్రకటించిన మంత్రి పార్థసారథిగత 7 సంవత్సర◌ాలుగా విజయ డెయిరీ చైర్మన్‌గా కొనసాగిన చలసానిరెండ్రోజుల క్రితం మళ్లీ చైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక.. రాజీనామా

## 2027 ఏప్రిల్ నెలలో ప్లాస్టిక్ నోట్ల విడుదల...




**విశాఖపట్నం , ఆగస్టు : 08, నేటి శుభోదయ :** దీర్ఘకాలం వచ్చే పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లను 2027 ఏప్రిల్ నుంచి పైలట్ ప్రాజెక్టుగా విడుదల చేయనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. తొలి దశలో రూ.10, రూ.20 నోట్లలో ఒక్కో డినామినేషన్కు 100 కోట్ల చొప్పున మొత్తం 200 కోట్ల నోట్లు చలామణిలోకి రానున్నాయి. ప్లాస్టిక్ నోట్లు పేపర్ నోట్లతో పోలిస్తే 2 నుంచి 4 రెట్లు ఎక్కువ కాలం మన్నుతాయని ఆర్ బి ఐ తెలిపింది. అయితే ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లను పూర్తిగా తొలగించే ఆలోచన లేదని, రెండు రకాల నోట్లు చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.

## ఏపీ జెన్ జీ నిరసనతో దద్దరిల్లిన దక్షిణం..

- ఆలోచింపజేసేలా పలు సంస్కృతిక కార్యక్రమాలు
- డీఎస్సీ అభ్యర్థుల కలలను తుంచేసిన కూటమి ప్రభుత్వం
- విద్యాశాఖకి నారా లోకేష్ రాజీనామా చేయాలి!
- దక్షిణ వైసీపీ శ్రేణుల నినాదాలతో హోరెత్తించిన జీవీఎంసి గాంధీ పార్క్






**విశాఖపట్నం, ఆగస్టు 08, నేటి శుభోదయ :** డిల్లీ జంతర్ మంతర్ జెన్ జీ నిరసన తలపించిన విధంగా దక్షిణ నియోజకవర్గ ఏపీ జెన్ జీ డీఎస్సీ అక్రమాలపై పోరాటంలో యువత స్వచ్ఛందంగా భాగస్వాములు అవుతున్నారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన మూడు రోజులపాటు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు చివరి రోజు శనివారం ఉత్తరాంధ్ర స్టూడెంట్ విభాగం అధ్యక్షులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ హాజరై డీఎస్సీ అక్రమాలపై ప్రసంగించారు. ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ ప్రెసిడెంట్,మాజీ కార్పొరేటర్ జానకిరామ్, 36, 37, 38, 39, 42 వార్డు అధ్యక్షులు మహమ్మద్ షకీల్, గురజాపు రవి,ముజీబ్ ఖాన్, బీసెట్టి ప్రసాద్ దీక్ష చేపట్టారు. వీరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తప్పిడి గుళ్ళు, తెలంగాణ సంప్రదాయ బోనాలు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చోడిపిల్లి శివ ఆధ్వర్యంలో మత్స్యకర పాటలతో ప్రదర్శనలు ప్రదర్శన ఏర్పాటు చేశారు. మత్స్యకర గెటప్స్ తో వాసుపల్లి బాబురావు అలరించారు. జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్ కుమార్తె తో భరతనాట్యం ఏర్పాటు చేశారు. పలు నాటకాలు ప్రదర్శిస్తూనే డీఎస్సీ అక్రమాలు బట్టబయలు చేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వినూత్న నిరసన చేపట్టారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మీడియాతో మాట్లాడారు. వైయస్సార్ పేద విద్యార్థుల కోసం, వైద్యానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోగలిగారని వెల్లడించారు. వాటిని అధికారంలోకి రాగానే విద్య వైద్యం కోసం జగన్మోహన్ రెడ్డి రెట్టింపు చేసి పేదలకు చేరువ చేశారన్నారు. అంతకుమించి చేస్తామని అబద్ధాల చంద్రబాబు మరోసారి ఐదు కోట్ల ప్రజల ఆశలపై నీళ్లు చల్లారన్నారు. సూపర్ సిక్స్ హామీ తో పాటు ముఖ్యంగా యువతకిచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్ లు, ఇంటికొక ఉద్యోగం వంటి హామీలు నెరవేర్చకపోగా కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తాం అన్న యువత ఆశలను తుంచేసారని వాసుపల్లి మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రధానీ నరేంద్ర మోడీ, అమిత్ షా ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న అక్రమాలపై కళ్ళు తెరవాలని వాసుపల్లి కోరారు. యువత పోరాట ఆగ్రహానికి గురికాకముందే నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి కి రాజీనామా చేయాలని లేని పక్షంలో వైసిపి వారికి అండగా పోరాటం చేస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. అలాగే సోమవారం 10వ తేదీన ఉదయం 10 గంటల నుండి జగదాంబ జంక్షన్ నుండి యువతతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కనకల ఈశ్వరరావు, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ జిల్లా వాణిజ్య విభాగం ప్రెసిడెంట్ సకలభక్తుల ప్రసాద్ రావు ,స్టేట్ ,జిల్లా, వార్డ్ స్టూడెంట్, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## భాష బతికితేనే సంస్కృతి బతుకుతుంది

- విలువల సాహిత్యానికి 'శ్రీవాణి' చిరునామా
- 500 సంచికల ప్రస్థానం ఓ మహాయజ్ఞం
- ఎంపి.కేశినేని చిన్ని



**విజయవాడ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆధ్యాత్మికత, సాహిత్యం, సంస్కృతి, మానవతా విలువలను ప్రజల్లోకి తీసుకెళ్తూ 'శ్రీవాణి' మాసపత్రిక 500 సంచికలు పూర్తి చేయడం ఒక పత్రిక విజయమే కాదనీ విలువల పరిరక్షణకు సాగిన మహాయజ్ఞమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన 'శ్రీవాణి' 500వ సంచిక ఆవిష్కరణ మహోత్సవంలో భారత సర్వోన్నత న్యాయమూర్తి గా సేవలందించిన జస్టిస్ నూతలపాటి వెంకటరమణ, ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ లతో కలిసి ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపీ చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూసమాజంలో సంచలనాలకు, వేగవంతమైన సమాచారానికి ప్రాధాన్యం పెరిగిన ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మికత, మానవత, నైతిక విలువలను కాపాడుతూ 'శ్రీవాణి' 500 సంచికల ప్రస్థానం సాగించడం అభినందనీయమన్నారు. 'శ్రీవాణి' చదివే పత్రికే మాత్రమే కాదని,జీవితాన్ని మార్చే పత్రిక అని చిన్ని పేర్కొన్నారు.విద్య ఉపాధిని ఇస్తుందనీ, విలువలు వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి అని ఆయన పేర్కొన్నారు. సమాజానికి సాహిత్యం కేవలం అద్దం కాదని, దిశానిర్దేశం చేసే మార్గదర్శి అని వివరించారు. ప్రముఖ కవి గురజాడ అప్పారావు చెప్పిన "దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్!" అన్న మాటలను ప్రస్తావిస్తూ సమాజం పట్ల బాధ్యత, మానవతా విలువలు ప్రతి ఒక్కరిలో పెరగాల్సిన అవసరం ఉందన్నారు."భాష బతికితే సంస్కృతి బతుకుతుంది!సంస్కృతి బతికితే జాతి బతుకుతుంది" అని చిన్ని చెప్పారు. తెలుగు భాష, సాహిత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా యువత సామాజిక మాధ్యమాలను వినియోగించడం తగ్గించి మంచి పుస్తకాలు చదివే అలవాటును పెంచుకోవాలని ఎంపి సూచించారు. పుస్తక పఠనం ద్వారా ఆలోచనా విధానం, వ్యక్తిత్వం, సమాజం పట్ల బాధ్యత మరింత బలపడతాయని విద్యార్థులకు సూచించారు.శ్రీ సత్యసాయి బాబా సందేశమైన "డ్యూటీ ఈజ్ గాడ్, వర్క్ ఈజ్ వర్షిప్"ను ప్రస్తావించిన ఎంపీ కర్తవ్యాన్ని దైవంగా భావించి పనిచేయడమే నిజమైన సేవ అని గుర్తుచేశారు. ఆధ్యాత్మికతను, మంచి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లే కృషిలో 'శ్రీవాణి' తనదైన ముద్ర వేసిందని అభినందించారు.'శ్రీవాణి'ని 500వ సంచిక వరకు తీసుకురావడంలో శ్రీ కొమరిగిరి కృష్ణమోహనరావు అంకితభావం, నిరంతర కృషి ఎంతో గొప్పదని కేశినేని శివనాథ్ కొనియాడారు. ఒక పత్రికను ఇంత సుదీర్ఘకాలం కొనసాగించడం వెనుక సంపాదకులు, రచయితలు, పాఠకులు, నిర్వాహకుల సమష్టి కృషి ఉందన్నారు.మంచి పత్రికలను ఆదరించడం అంటే భావితరాలకు మంచి విలువలను అందించడమేనని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సానుకూల ఆలోచనలు విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు."మంచిని గ్రహిద్దాం. మంచిని పెంచుదాం. పది మందికి పంచుదాం" అని పిలుపునిచ్చారు.అదే స్పూర్తితో 'శ్రీవాణి' మరిన్ని సంచికలు పూర్తి చేసి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.500వ సంచికతో 'శ్రీవాణి' చారిత్రక మైలురాయిని చేరుకుందని, ఇది తెలుగు సాహిత్యానికి, విలువల ఆధారిత పత్రికా రంగానికి గర్వకారణమని కేశినేని శివనాథ్ పేర్కొంటూ నిర్వాహకులు, రచయితలు, పాఠకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు సాహితీవేత్తలు , విద్యావేత్తలు,శ్రీ వాణి మాస పత్రిక పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణకు ముందస్తు అవగాహన కార్యక్రమం.. -"మీకోసం మీ పోలీస్"

**విశాఖపట్నం , ఆగస్టు 8 , నేటి శుభోదయ :** గౌరవనీయులైన పోలీస్ కమిషనర్ , డీసీపీ మేడం, ఏడీసీపీ మేడం మరియు ఏసీపీ వారి ఆదేశాల మేరకు.... ఇన్స్పెక్టర్ జి.డి బాబు, సౌత్ క్రైమ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో దొంగతనాల నివారణకు సంబంధించి ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా "మీకోసం మీ పోలీస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు గ్రామంలో, నగర శివారు ప్రాంతం కావడంతో దొంగతనాలు మరియు ఇతర నేరాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దువ్వాడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్తిబాబు మరియు పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలోని ప్రజలను వ్యక్తిగతంగా కలిసి, ఇళ్ల భద్రత, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలపై అప్రమత్తంగా ఉండటం, విలువైన వస్తువులను సురక్షితంగా భద్రపరచుకోవడం మరియు ఏదైనా అనుమానాస్పద పరిస్థితి గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, తమ పరిసర ప్రాంతాల్లో నేరాల నివారణకు భాగస్వాములుగా ఉండాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సందర్భంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులకు సంబంధించిన అనుమానాస్పద కదలికలను వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది.దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం, ప్రజల్లో భద్రతా అవగాహన పెంపొందించడం మరియు ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువ





కావడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమం ద్వారా కొత్తూరు గ్రామ ప్రజలకు నేర నివారణ మరియు వ్యక్తిగత భద్రతకు సంబంధించిన పలు సూచనలు అందించడం జరిగింది.

## కోరుకొండ బస్టాండ్ వద్ద వైసీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్షలు..

- దీక్షలకు సంఘీభావం తెలిపిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా..



**కోరుకొండ, ఆగస్టు 8, నేటి శుభోదయ :** రాష్ట్రంలో జరిపిన డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తు.. కోరుకొండ బస్టాండ్ జంక్షన్ వద్ద శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షల చేపట్టారు. ఈ దీక్షలకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ నిర్వహణలో ఆధారాలతో సహా తప్పు లు దొరికినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయ కపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక్క టీచర్ పోస్ట్ ను రూ.10 లక్షలు రూ.20 లక్షలకు బేరాలు సాగించిన ఆడియో వీడి యో టేపులు సైతం బయటకు వచ్చాయ న్నారు. డీఎస్సీలో తప్పు చేసారు కాబట్టే ఈ చంద్రబాబు ప్రభుత్వం భయపడుతుందన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, దాన్ని కూట మి పార్టీ అధికా రంలోకి రాగానే రద్దు చేశార న్నారు. మెగా డీఎస్సీ పేరుతో 3.5 లక్షల మంది నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మెగా దగా చేసింద న్నారు. ఈ డీఎస్సీ నిర్వ హణలో ఎవరెవరు నింది తులుగా ఉన్నారని స్పష్టంగా తెలుస్తున్నప్ప టికీ అధికారాన్ని అడ్డంపెట్టి తప్పించు కుంటున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేస్తే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందన్నా రు. వాటిని కాలరాస్తున్న చంద్రబాబు సర్కార్ ఢిల్లీ ఘటనను గుర్తుపెట్టుకుని ప్రవర్తించాలని సూచిం చారు. లేనిపక్షంలో నిరుద్యోగులు, విద్యార్థు లు తరఫున లోకేష్ రాజీనామా చేసేంతవరకు ఉద్యమిస్తామని రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .